A

PROJECT REPORT ON

# JUDGES IN THE BIBLE

Submitted In Partial Fulfillment of the Requirement for the

Award of the

MASTER OF DIVINITY

IN

MINISTRY

BY

KODALI SURENDRA PAUL

(Register No: KBIIMD19409)

TO

KARUNYA BIBLE INSTITUTE INTERNATIONAL

(Affiliated with IICM, USA/INDIA )

GUDIVADA, KRISHNA DISTRICT, ANDHRA PRADESH

2018 - 2020

CERTIFICATE

This is to certify that dissertation entitled "JUDGES IN THE BIBLE embodies the original work done by KODALI SURENDRA PAUL (Regd.No: KBIIMD19409) under the Guidance of Dr.Nelapati Samuel (Karunya Gospel Ministries, Gudivada) in the partial fulfillment of the requirement for the award of the MASTER OF DIVINITY in ministry, Karunya Bible stitute Internation Affiliated with IICM, USA/INDIA, Gudivada during the academic year 2018-2020.

Signature of the Student:

Name:  KODALI SURENDRA PAUL

Regd.No. KBIIMD19409

Signature of the Guide :

Name : Rev. Dr. Nelapati Samuel

Designation: Founder and President

Karunya Gospel Ministries

Gudivada.

## ACKNOWLEDGEMENTS

At the outset, I would like to give thanks to God for His Great help and enabling Grace in this project work and also extend my thanks to Karunya Bible institute international. Especially I give thanks to the Director and family who graciously allowed me to study the Master Divinity course in their college. Their encouragement and prayers brought lots of contribution toward the completion of the Degree of Master in Divinity. without their help this project work would be undone. In the long run, I would like to thank my Godly parents for their fervent prayer and financial help toward this project. I greatly acknowledge this work as a great help and guide in my Christian life. I have a great desire and aspiration to know more about the teaching of God's word and to experience in my daily Christian life.

Amen!

KODALI SURENDRA PAUL

# DECLARATION

I here by declare that this dissertation entitled "JUDGES IN THE BIBLE embodies the original work done by me in partial fulfillment of the requirement for the award of the degree of Master of Divinity in Ministry under the esteemed guidance of Dr. Nelapati Samuel. (Karunya Gospel Ministries, Gudivada) I also declare that this project is the result of my own effort and it has not been submitted to another university or any other institution for the award of any Degree or Diploma.

Place:

Date:

## INDEX

## (విషయ సూచిక)

(1). బైబిల్ నందున్న న్యాయాధిపతులు (రిఫరెన్స్ లతో ).

(2). వీరి జీవిత వివరణ బైబిల్ నందు ప్రస్తావించుటలో దేవుని ఉద్దేశ్యం.

(3). వీరి గురించి మంచి మరియు చెడు విషయములు.

(4). వీరి జీవితాల నుండి నేను గ్రహించిన విషయములు.

(5). నన్ను ప్రభావితం చేసిన వ్యక్తి జీవితం.

(6). నేను పోల్చుకోగలిగిన వారి జీవితం.

(7). వీరి జీవిత కాలంలో వీరిని ప్రభావితం చేసిన విషయములు.

(8). వీరి జీవితాల నుండి నేను ఇతరులకు బోధించే విషయములు.

(9). ఈ బైబిల్ స్టడీ నాకు ఉపయోగ పడిన విధానము.

(10). అవగాహన ముగింపు.

**న్యాయాధిపతులు గ్రంథ పరిచయము :** యెహోషువ ద్వారా ఇశ్రాయేలీయులు ఎన్నో ఘన విజయాలు అందుకొని కనాను దేశమును ఆక్రమించుకున్నారు. శత్రువులందరినీ పూర్తిగా నిర్మూలించండి అని దేవుడు ఇచ్చిన ఆజ్ఞను వారు నిర్లక్ష్యము చేశారు. వారిని తమ ప్రక్కనే ఉండనిచ్చారు. వారిని పెండ్లి చేసుకొని, బంధువులు అయ్యారు. వారి దేవతలను పూజించి, యెహోవా దేవుని మరచిపోయి విగ్రహారాధనలోకి ఈడ్చబడ్డారు. వారి ఆలయాల్లో వ్యభిచారం చేసి, నరబలులు, శిశుబలులు చేశారు. అన్యులతో వ్యాపారము చేసి, ఐశ్వర్యము పొంది, మాకు ఇది చాలు అనుకొన్నారు.

దేవుని ధర్మ శాస్త్రమును విసర్జించి, తమ దృష్టిలో ఏది నచ్చితే అది చేశారు. ఇశ్రాయేలీయుల నైతిక పతనము వారి దేశాన్ని సైనికముగా బలహీనపరచింది. వారి శత్రువులు వారిని మొత్తి బాధపెట్టినప్పుడు, దేవునికి మొఱ్ఱ పెట్టారు. దేవుడు వారిని కరుణించి న్యాయాధిపతులను పంపి వారిని విడిపించాడు.

యెహోషువ కాలము (క్రీ.పూ 1398) నుండి దావీదు కాలము (క్రీ. పూ 1043) ల మధ్య దాదాపు 350 సంవత్సరాల కాలములో దేవుడు 14 మంది న్యాయాధిపతులను ఇశ్రాయేలీయులకు అనుగ్రహించాడు. ప్రజలకు విశ్వాసము లేకపోయినప్పుడు కూడా దేవుడు తన నమ్మకత్వాన్ని వారి పట్ల చూపించాడు.

***రచయిత :*** *ఖచ్చితముగా చెప్పలేము, యూదుల తాల్ముడ్ ప్రకారము సమూయేలు*

***వ్రాయబడిన కాలము:*** *క్రీ. పూ 1045,* ***వ్రాయబడిన స్థలము :*** *కనాను దేశము*

***ముఖ్యాంశాలు :*** *అవిధేయత: ఇశ్రాయేలీయులు దేవుని మార్గముల నుండి తొలగిపోయారు. భ్రష్టత్వములో మునిగిపోయారు. వారి దేశము బలహీనంగా మారింది.*

*అపజయం: వారి శత్రువులు ఇశ్రాయేలీయులను ఓడించి, ఆక్రమించుకొని, బాధ పెట్టారు.*

*పశ్చాత్తాపము: బాధలో ఉండి ఇశ్రాయేలీయులు దేవునికి మొఱ్ఱ పెట్టారు.*

*దేవుని సహాయము: దేవుడు వారి మొఱ్ఱ విని, న్యాయాధిపతులను పంపి వారిని శత్రువుల నుండి విడిపించి సహాయము చేసాడు.*

*వివక్ష చూపని దేవుడు: యెఫ్తా వేశ్య కుమారుడు అయినప్పటికీ దేవుడు ఆయనను తన పనిలో ఉపయోగించుకున్నాడు. దెబోరా స్త్రీ అయినప్పటికీ దేవుడు ఆమెను తన పనికి పిలుచుకొన్నాడు. దేవుడు పక్షపాతి కాదు, ఆయనకు అందరూ సమానమే.*

*హింస: ఒక వ్యక్తి తన భార్యను చంపి పండ్రెండు ముక్కలు చేసి, ఆ ముక్కలను దేశమంతా పంపించిన భయంకర సంఘటనను 19 అధ్యాయములో చదువుతాము. దేవుని భయము లేని సమాజములో హింస పెరిగిపోతుంది. ప్రజల ప్రాణాలకు విలువ ఉండదు.*

*ముఖ్య వ్యక్తులు: ఒత్నీయేలు, ఏహూదు, షంగరు, దెబోరా, బారాకు,గిద్యోను,తోలా, యాయీరు,యెఫ్తా, ఇబ్సాను, ఏలోను, అబ్దోను,సమ్సోను*

***గ్రంథ విభజన :***

*ఇశ్రాయేలీయుల అవిధేయత (1:1 – 3:6)*

*మొదటి అంకం (1:1 – 2:5)*

*రెండవ అంకం (2:6 – 3:6)*

*న్యాయాధిపతుల కాలము (3:7 – 16:31)*

*మొదటి తరం: ఒత్నీయేలు (3:7-11)*

*రెండవ తరం: ఏహూదు, షంగరు (3:12 – 30)*

*మూడవ తరం: దెబోరా, బారాకు (4:1 – 5:31)*

*నాలుగవ తరం: గిద్యోను (6:1 – 8:32)*

*ఐదవ తరం: తోలా, యాయీరు (8:33 – 10:5)*

*ఆరవ తరం: యెఫ్తా, ఇబ్సాను, ఏలోను, అబ్దోను (10:6 – 12:15)*

*ఏడవ తరం: సమ్సోను (13:1 – 16:31)*

*ఇశ్రాయేలు నైతిక పతనము (17 – 21)*

*మీకా విగ్రహారాధన (17-18)*

*గిబియా లో హత్య (19)*

*అంతర్గత యుద్ధము (20-21)*

**ముఖ్య ప్రవచనాలు :**

*కనానీయుల మీద విజయము (1:1-4)*

*అసంపూర్తిగా మిగిలిన కనాను దేశ ఆక్రమణ (2:1-3)*

*ఇశ్రాయేలీయులు మారుమనస్సు పొందితే విడుదల వస్తుంది (10:13 -14)*

*ప్రభువైన యేసు క్రీస్తు రూపం: తన ప్రజలను రక్షించటానికి దేవుడు న్యాయాధిపతులను పంపాడు. కాలము సంపూర్ణమయినప్పుడు దేవుడు తానే మనమధ్యకు ఒక న్యాయాధి పతిగా వచ్చాడు. ఈ 14 మంది న్యాయాధి పతులు బలహీనులు, అసంపూర్ణులు, పాపాలు చేసిన వారు. యేసు క్రీస్తు బలవంతుడైన, పరిపూర్ణుడైన, పాపములేని న్యాయాధిపతి. ఆయన మనలను విమోచించి, రక్షించి, విజయము అనుగ్రహించాడు. 'అయినను మన ప్రభువైన యేసుక్రీస్తు మూలముగా మనకు జయము అనుగ్రహించుచున్న దేవునికి స్తోత్రము కలుగును గాక' (1 కొరింథీ 15:57).న్యాయాధిపతుల కాలము (3:7 – 16:31)*

## 1. బైబిల్ నందున్న న్యాయాధిపతులు రిఫరెన్స్ లతో.

*మొదటి తరం: ఒత్నీయేలు (3:7-11)*

*రెండవ తరం: ఏహూదు, షంగరు (3:12 – 30)*

*మూడవ తరం: దెబోరా, బారాకు (4:1 – 5:31)*

*నాలుగవ తరం: గిద్యోను (6:1 – 8:32)*

*ఐదవ తరం: తోలా, యాయీరు (8:33 – 10:5)*

*ఆరవ తరం: యెఫ్తా, ఇబ్సాను, ఏలోను, అబ్దోను (10:6 – 12:15)*

*ఏడవ తరం: సమ్సోను (13:1 – 16:31)*

## 2.న్యాయాధిపతుల జీవిత వివరణ బైబిల్ నందు ప్రస్తావించడంలో దేవుని ఉద్దేశ్యం.

*న్యాయాధిపతుల జీవితముల నుండి మరియు గ్రంధం నుండి మనం నేర్చుకోవలసిన పాఠాలు ఉన్నాయి. అందువలన దేవుడు వారి జీవిత వివరణ తెలియజేసారు.*

*దేవుడు లేని సమాజము: ఆ దినములలో ఇశ్రాయేలీయులకు రాజు లేడు; ప్రతి వాడును తన తన ఇష్టానుసారముగా ప్రవర్తించుచువచ్చెను (న్యాయాధిపతులు 21:25).*

*నేడు మన సమాజము కూడా ఇలానే ఉంది. ప్రతి ఒక్కరూ వారి ఇష్టానుసారం జీవిస్తున్నారే కానీ, దేవుడు ఏమనుకొంటాడు అని ఆలోచించేవాళ్ళు తగ్గిపోతూ ఉన్నారు.*

*దేవుని భయం: దేవుని భయము పోయిన తరువాత మనము నైతికంగా పతనములోకి వెళ్ళిపోతాము. మన జీవితములో దేవుని భయము ఉందా?*

*పాపము తెచ్చే పతనము: ఇశ్రాయేలీయుల పాపాలు వారిని పతనము నకు నడిపించాయి. మన జీవితములో పాపమును మనం ఒప్పుకొని, విడిచిపెట్టామా?*

*అన్యులతో మత కలయికలు: ఇశ్రాయేలీయులు అన్యులతో కలిసి వారి మతాలను అవలంబించారు. వారి పరిశుద్ధతను కోల్పోయారు. అన్యులతో స్నేహము చేయవచ్చు, కానీ వారి మతమును క్రైస్తవ్యములో కలిపే ప్రమాదాన్ని మనం గుర్తించామా? అన్ని మతాలూ ఒక్కటే అనే సాతాను అబద్దాన్ని నమ్ముచున్నామా?*

విగ్రహారాధన: ఇశ్రాయేలీయులు దేవుని వదలిపెట్టి విగ్రహాలు చేసుకొన్నారు. మన జీవితములో డబ్బు, స్టేటస్, కీర్తి, పదవులు లాంటి విగ్రహాలు మనలను దేవుని ప్రేమించకుండా చేసే అవకాశం ఉంది. ఆ విషయములో మనము జాగ్రత్తగా ఉన్నామా?

అక్రమ సంభందాలు: గిద్యోను ఒక స్త్రీ తో అక్రమ సంభందాన్ని పెట్టుకొని అబీమెలెకును కన్నాడు. అబీమెలెకు గిద్యోను కుటుంబాన్ని వేధించాడు. అతని 69 మంది కుమారులను హతమార్చాడు. అక్రమ సంబంధాలు మన సమాజములో ఎన్నో కుటుంబ కలహాలకు, హత్యలకు కారణమవుచున్నాయని గుర్తించామా?

లైంగిక పాపాలు: సమ్సోను శారీరకంగా బలాఢ్యుడు. దేవుని మీద గురి పెట్టకుండా, స్త్రీల మీద వ్యామోహాన్ని పెంచుకొని చివరకు తన ప్రియురాలు చేసిన నమ్మక ద్రోహము వలెనే ప్రాణాలు కోల్పోయాడు. మన జీవితములో సెక్స్ పాపాలు ఉంటే, వాటిని గుర్తించి, ఒప్పుకొని, విడిచిపెట్టామా? దెలీలా లాంటి స్త్రీలను సాతాను మన జీవితములోకి పంపే అవకాశము ఉంది. మనం స్నేహాలు, సహవాసాలు, సంబంధాలు పెట్టుకొనే ముందు అవి దేవునితో మన సంబంధాన్ని ఎలా ప్రభావితము చేస్తాయో ఆలోచిస్తున్నామా?

తొందరపడి శపధాలు: యెఫ్తా తొందరపడి శపథం చేసాడు (11 అధ్యాయము). తరువాత చాలా విచారించాడు. మన మాటలు జాగ్రత్తగా మాట్లాడుచున్నామా?ఇశ్రాయేలీయుల నైతిక పతనము వారి దేశాన్ని సైనికముగా బలహీనపరచింది.

వారి శత్రువులు వారిని మొత్తి బాధపెట్టినప్పుడు, దేవునికి మొర పెట్టారు. దేవుడు వారిని కరుణించి న్యాయాధిపతులను పంపి వారిని విడిపించాడు. యెహోషువ కాలము (క్రీ.పూ 1398) నుండి దావీదు కాలము (క్రీ. పూ 1043) ల మధ్య దాదాపు 350 సంవత్సరాల కాలములో దేవుడు 14 మంది న్యాయాధిపతులను ఇశ్రాయేలీయులకు అనుగ్రహించాడు. ప్రజలకు విశ్వాసము లేకపోయినప్పుడు కూడా దేవుడు తన నమ్మకత్వాన్ని వారి పట్ల చూపించాడు. యెహోషువ పుస్తకములో తేటగా చెప్పబడిన ఇశ్రాయేలీయుల పరిస్థితికి భిన్నమైన పరిస్థితిని చెప్పే పుస్తకమే ఈ "న్యాయాధిపతులు". లోబడె గుణము కల్గిన ఒక సమూహము దేవుని శక్తిని ఆనుకొని కనానును జయించుట మనము యెహోషువలో చూస్తున్నాము. న్యాయాధిపతులలో లోబడని, విగ్రహారాధన చేయు ప్రజలు దేవునికి వ్యతిరేకముగా నిలుచుట వలన మరలా మరలా ఓటమి పొందిన దృశ్యమును చూస్తున్నాము. దేవుని ఆజ్ఞలను విడిచి పెట్టిన తరువాత తమ ఇష్టము చొప్పున నడచు ఈ ప్రజలు అనేక రకములైన జనాంగముల వలన హింసను, క్రూరత్వమునకు బలైయ్యారు. సుమారు 350 సంవత్సరాల ఇశ్రాయేలీయుల చరిత్ర ఈ పుస్తకములో చెప్పబడుచున్నది. ఈ పరిస్థితుల మధ్య వారిని విడిపించుటకు పరాక్రమము గల నాయకులను దేవుడు లేవుచున్నాడు. ప్రతినాయకుని కాలంలో ప్రజలు పశ్చాత్తాపపడినప్పుడు, సమాజములో మంచి పరిపాలన సమాధానము స్థిరపరచబడుచున్నది. అయినప్పటికిని ఆ నాయకుల తరువాత మరలా వారు మహా గొప్ప దేవుని విడిచి పెట్టి పాపములోనూ, విగ్రహారాధనలోను పడిపోవుచుండిరి. దేవుడు పాపమును శిక్షించును అనేది ఖచ్చితము.

## 3. న్యాయాధిపతుల జీవితముల నుండి గ్రహించిన విషయాలు.

***న్యాయాధిపతియైన గిద్యోను జీవితము నుండి కొన్ని విషయాలు.***

*(పరాక్రమముగల బలాఢ్యుడా, యెహోవా నీకు తోడై యున్నాడు". న్యాయా 6:12) యెహోవా దూత ప్రత్యక్షమై, "పరాక్రమముగల బలాఢ్యుడా, యెహోవా నీకు తోడై యున్నాడు" అని చెప్పినప్పుడు గిద్యోనుకు ఎంత ఆశ్చర్యం కలిగివుంటుంది. న్యాయాధిపతుల గ్రంథం 6 అధ్యాయములో సంగతులు చూస్తే చీకటి దినములు అవి, ఇశ్రాయేలు ప్రజల జీవితాలు, ఆత్మీయ అంధకారం కమ్ముకున్న దినములు అవి, పాపం దేవుని ప్రజలను బానిసలుగా చేసింది.. శత్రువులైన మిద్యానియులు మిడతల దండువలె అసంఖ్యాకంగా ఉండి, పచ్చని పొలాలను పాడుదిబ్బలుగా చేస్తున్నారు. ఆ సమయంలో ఇశ్రాయేలీయులు దుర్భర స్థితిలో ఉన్నారు. ఏడు సంవత్సరాలపాటు, విత్తిన విత్తనాలు మొలకెత్తడం మొదలెట్టిన వెంటనే మిద్యానీయులు, అమాలేకీయులు, తూర్పున ఉండే వాళ్ళు ఒంటెలపై గుంపులు గుంపులుగా వచ్చి దేశాన్ని దోచుకునేవారు. దాడిచేస్తున్నవారి పశువులు పచ్చిక మైదానాల్లోపడి పచ్చనిదంతా మేసేసేవి. కానీ ఇశ్రాయేలీయులకు గాడిదలు లేవు, ఎద్దులు లేవు, గొఱ్ఱెలు లేవు. మిద్యానీయుల భయం ఎంతగా ఆ ఉండేదంటే నిరుపేదలైపోయిన ఇశ్రాయేలీయులు పర్వతాలను, గుహలను, చొరబడడానికి కష్టమైన ప్రాంతాలను ఆశ్రయించేవారు.*

*శత్రువులకు భయపడి ద్రాక్షగానుగలో రహస్యంగా ధాన్యం నూరుస్తున్న గిద్యోను తాను పరాక్రమశాలినని ఎంత మాత్రం భావించి ఉండక పోవచ్చు. గిద్యోనుకు *తన బలం తనకే తెలియని పరిస్థితులలో ఉన్నాడు*. అవును ప్రియ దేవుని బిడ్డా! ఒక్కొక్కసారి నీబలం నీకే తెలియని పరిస్థితిలో నీవుంటున్నావు. దేవుని మాటలు గిద్యోనుకు ఆశ్చర్యకరంగా ఉన్నాయి. గిద్యోను ఇశ్రాయేలులో పరాక్రమముగల నాయకుడు కాగలడని దేవునికున్న నమ్మకాన్ని సూచిస్తున్నాయి. అయినా కూడా ఆ విషయం గురించి గిద్యోనుకు నమ్మకం లేదు. ఆనాటి సంగతులు నేటి మన జీవితాలకు ఆత్మీయ పాఠాలుగా వున్నాయి. ఆనాటి వారి జీవితాలలో ముఖ్యంగా మూడు సమస్యలు కనిపిస్తాయి. నాయ్యా 6:2. మొదటిది, ఇశ్రాయేలు శ్రమలో వున్నారు. ఆనందం వారిలోలేదు .మిద్యానియుల అధిపత్యం వుంది, వారి స్వంత స్థలంలోనే వారు దాసులుగా బ్రతుకుతున్నారు. రెండవది, న్యాయా 6:13 వారి జీవితాలలో, దేవుని గొప్ప కార్యాలు కేవలం ఒక జ్ఞాపకాలుగా మిగిలిపోయాయి. అది చరిత్రగానే మిగిలి పోయింది, దేవుడు వారి జీవితాలలో కార్యం జరిగించట్లేదు. గిద్యోను అదే మాట అన్నాడు. మూడవది, న్యాయా 6:3 వారు కష్టపడి పని చేస్తున్నారు. కాని ఫలితం లేని సేవ. కష్టించి పనిచేస్తున్నారు, కాని శత్రువు ఎత్తికొని పోతున్నాడు. కష్టించిన ఫలితం లేదు. కరువులోనే బ్రతుకుతూనే వున్నారు. వారి జీవనోపాధి దొంగిలించబడింది.bపై మూడు సంగతులు నాటి ఇశ్రాయేలీయుల సంఘంలోనే కాదు. నేటి సంఘాలలో విశ్వాసుల జీవితాలలో దుస్థితి ఇది.*

1. అనందం లేదు: మన స్వస్థలంలోనే, సంఘాలలో వుంటూ నెమ్మది ఆనందం అనుభవించ లేక పోతున్నాం. 2. ఘనమైన జీవితంలేదు: సంఘాలలో సేవలో, దేవుని గొప్ప కార్యాలు, జ్ఞాపకాలుగా మిగిలిపోయాయి, ఎప్పుడో భక్తుల జీవితాలలో దేవుడు అలాచేసాడు, సేవ అలా జరిగింది, ఇలాంటి కార్యాలు జరిగాయి, అని చరిత్రలు చెప్పుకొని ఆనందిస్తున్నాము. కాని మన జీవితాలలో దేవుడు కార్యాలు నాడు చేసినట్టు నేడు చేస్తున్నాడా? కారణమేమి? అది ఆయన లోపం కాదు, మన లోపమే. 3. వృధా ప్రయాస: కష్టపడి సేవ చేసినా, ప్రయాసపడినా, ఫలాన్ని, ఫలితాన్ని శత్రువు ఎత్తుకు పోతున్నాడు. సేవ ఫలం కనిపించటం లేదు. అలాంటి దినములలో దేవుడు లేపుకొన్న వ్యక్తి గిద్యోను. ఎందుకు గిద్యోనునే లేపాడు? ఒక్కడు ఏమి చేయగలడు? ఉజ్జీవం ఎప్పుడు ఒక్కరితోనే ప్రారంభం అవుతుంది.ప్రభువుకు నమ్మకమైన వారు ఒక్కరు చాలు. గిద్యోను, మిద్యానీయులపై దాడి చేయడంలో దేవుడు తనకు తోడై ఉంటాడని చూపించే సూచన ఇవ్వమని అడిగాడు, హామీ ఇవ్వమని ఆయన సహేతుకంగా అడిగినదాని ప్రకారం చేయడానికి ప్రభువు సుముఖత చూపించాడు. కాబట్టి తనను చూడడానికి వచ్చిన దూతకు గిద్యోను ఆహారమును అర్పణముగా అర్పించినప్పుడు ఆ రాతిలో నుండి అగ్ని వచ్చి ఆ అర్పణను దహించివేసింది. యెహోవా గిద్యోను భయాన్ని పోగొట్టిన తర్వాత, ఆ స్థలంలో గిద్యోను ఒక బలిపీఠం కట్టాడు. న్యాయా 6:12-24.

*గిద్యోనులో దేవుడు చూసిన  లక్షణాలు ఏమిటి? గిద్యోనులో వున్నా విశేషతలు ఏమిటి?*

*1. అంగీకరించబడిన జీవితం:- న్యాయా 6:17- 21 వరకుచదవండి.  "అందుకతడు నాయెడల నీకు కటాక్షము కలిగిన యెడల నాతో మాటలాడుచున్న వాడవు నీవేఅని నేను తెలిసి కొనునట్లు ఒక సూచన కనుపరచుము."*

*సూచన  ఎందుకు అడిగాడు, గిద్యోను. అద్భుతం చేయమని కాదు, అగ్ని పంపమని కాదు. అందులో పాఠం  వుంది, అతని బలిని ప్రభువు అంగీకరించాలని సూచన అడిగాడు.*

*గిద్యోను దేవుణ్ణి పరిక్షించలేదు, కాని తన జీవితాన్ని పరీక్షించు కున్నాడు. తన జీవితం బలి, అర్పణ దేవునికి అంగీకరమా కాదా, అని పరీక్షించు కున్నాడు.*

*కయీను అర్పణ తెచ్చాడు కాని అంగీకరించ బడక పోవటానికి  కారణం అతని జీవితమే.*

*కీర్తన 139:23-24 దావీదు నేరుగా దేవుణ్ణి అడిగాడు. నన్ను పరీక్షించు అని. నీ రహస్య జీవితం ఎలావుంది, నీవు ఎవరివైనా ... ఆయనకు లెక్క లేదు, ఈ రోజుల్లో ఆయనకు అవసరమైన వారు అట్టి వారే...*

*దేవుడు గిద్యోను అర్పణ అంగీకరించాడు. కాబట్టి ఒక్కడే అయినా దేవుని కొరకు, ఉపయోగించ బడ్డాడు. నీ రహస్య జీవితన్ని బహిరంగ జీవితాన్ని, కుటుంబ జీవితాన్ని, ఆయన స్వీకరించాలి. అలా ఉన్నాయా మన జీవితాలు? అలా వుంటే ఎందుకు మనలను ఆయన ఉపయోగించడు..?*

*2. సాక్ష్యంతో  కూడిన జీవితం:- న్యాయా 6:25-28 ఆ రాత్రే దేవుడు గిద్యోనుకు ఒక సవాలునిచ్చాడు, దేవుని కొరకు ఒక బలిపీఠం కట్టుట మాత్రమే కాదు, తన తండ్రి కట్టిన బయలు దేవతా స్థంబాన్ని నరికి వేయమన్నాడు.*

*మన ఇంటిలో ఎదో ఒకటే వుండాలి, రెండు తలంపుల మధ్య, రెండు స్థలాలలో ఉండరాదు. ఒక ఖచ్చితమైన నిర్ణయానికి రావాలి, మార్పు చెందిన రాత్రే, తన జీవితంలో తన ఇంటిలో లోకసంభందమైనవి పడగొట్టగలగాలి. అవి మన పితరులవైన మన ప్రియులవి అయిన వాటిని పడగొట్టా గలగాలి. తన జీవితంలో మార్పు కలిగిన ఆ రాత్రే ఆ కార్యం చేసాడు. ఆ కార్యాలు నెమ్మదిగా చేసేవి కాదు. వెంటనే చేయాల్సిన కార్యాలు అవి. ఇక నుంచి నేను బయలు వాడను కాను, ఇక నుంచి నేను ప్రభువుకు చెందిన వాడను, అని నిరూపించాలి అంటే లోకాశలు పడగొట్టాలి. తానెవరో ఆ దినాన తేలి పోవాలి, ప్రజలందరికి నీవేవరవో తెలియాలి. ప్రభువు కొరకై తెగింపు కావాలి. ఎవరికీ భయపడక, రోషము పూని కార్యాలు చేయాలి, కులము అనే దేవతా స్థంబాలు, ఆచారాలు అనే బలిపీఠములు, వాక్యానికి బిన్నమైన  బోధలు అనే దేవతా స్తంభాలు, పడగొట్టుటకు సిద్ధంగా వున్నామా? మనం ప్రభువు వారం అని ప్రపంచానికి తెలియాలి. నోటి మాటలు కాదు, జీవితాల ద్వారా ప్రభువు దాసులమని ఋజువు చేద్దాం. 3. ఆత్మతో నిండిన జీవితం:- న్యాయా 6:33-40. పరిశుద్ధాత్మతో నడిపింప బడినవాడు గిద్యోను. భక్తుల శక్తి రహస్యం ఇదే. మనుష్యులను సంతోష పెట్టుటలో మునిగి ఉన్నాము.*

మనలను నడిపిస్తున్నది మనుష్యులు, గుంపులు, కుటుంబాలు. మనము ఎవరి చేత నడిపింప బడుతున్నాము? అపో. కార్యములు6:10. మనుష్యులకు భయపడకూడదు. స్తెఫను ధైర్యానికి కారణం అతడు ఆత్మపూర్ణుడు కావటమే. స్తెఫను నిర్భయంగా మాట్లాడాడు. మనం కూడా ప్రభువు ప్రకటించమన్నది నిర్భయంగా ప్రకటిద్దాం. అపోస్తలుల కార్యములు 16:6-10 పౌలు పరిశుద్ధత్మకు విధేయత చుపినందుననే , మాసిదోనియలో సంఘాలు, ఏర్పడ్డాయి. వారు పరిశుద్ధాత్మచే నడిపించ బడ్డారు. మనుష్యులచే కాదు, వారి శరీరంచే కాదు, బంధువులు స్వజనులచే కాదు, పరిశుద్ధత్ముడు వారిని నడిపించాడు.

తదుపరి దేవుడు గిద్యోనును అద్భుతమైన రీతిలో ఎలా వాడుకున్నాడో మనకు తెలుసు. గిద్యోను గురించిన వృత్తాంతం నుండి మనం ప్రోత్సాహం పొందవచ్చు, ఎందుకంటే ఎంతో బలహీనంగా లేదా నిస్సహాయంగా కనిపించేవారిని ఉపయోగించి కూడా దేవుడు తన ప్రజలను ఎలాంటి ప్రమాదం నుండైనా తప్పించగలడని అది నిరూపిస్తోంది. గిద్యోను 300 మందితో లక్షల మంది మిద్యానీయులను నాశనం చేయగలగడం దేవుని అనంతమైన శక్తికి నిదర్శనంగా ఉంది. మనం చాలా దుర్భరమైన స్థితిలో ఉండి, మన శత్రువులకన్నా చాలా తక్కువ సంఖ్యలో ఉండవచ్చు. అయినప్పటికీ, గిద్యోనుకు సంబంధించిన బైబిలు వృత్తాంతం దేవుని మీద విశ్వాసం ఉంచమని మనల్ని ప్రోత్సహిస్తోంది. ఆయన తనపై విశ్వాసం ఉంచేవారందరినీ ఆశీర్వదించి, విడిపిస్తాడు. మనం కూడా ప్రభువుకు అప్పగించుకొని, మన బలం మనం తెలుసుకొని పరిశుద్దాత్మ ద్వారా దేవుని కొరకు ఘనమైన కార్యాలు చేద్దాం!

## 4. న్యాయాధిపతుల జీవితముల నుండి ఇతరులకు బోధించే విషయాలు.

### సమ్సోను జీవితము నుండి ఇతరులకు బోధించే విషయములు.

సమ్సోను జీవితములో నుండి కొన్ని సత్యాలు మనము చూద్దాము. న్యాయాధి పతులు గ్రంథము 13 అధ్యాయము నుండి, సమ్సోను జీవితము గురించి కొన్ని విషయాలు తెలుసు కుందాము. ఇశ్రాయేలీయులు కనాను దేశములో స్థిరపడ్డారు. వారి చుట్టూ అనేక జనాంగముల వారు అప్పటికే అక్కడ ఉన్నారు. పశ్చిమాన ఫినిషియులు, ఫిలిష్తీయులు, తూర్పున అమ్మోనీయులు, మోయాబీయులు, దక్షిణాన ఎదోమీయులు వారిని చుట్టుముట్టారు. వారిని ఓడించండి అని దేవుడు వారిని ఆదేశించాడు. అయితే, ఇశ్రాయేలీయులు దేవుని మాట వినలేదు. తమ చుట్టూ ఉన్న జాతుల వారితో కలిసిపోవటం ప్రారంభించారు. ఈ జాతుల వారు ఇశ్రాయేలీయులను ఏడిపించడం మొదలుపెట్టారు. వారిని అందరి కంటే ఎక్కువగా వేధించింది ఫిలిష్తీయులు. ఈ ఫిలిష్తీయలతో ఇశ్రాయేలీయులు శతాబ్దాల పాటు యుద్ధాలు చేశారు, న్యాయాధిపతుల కాలములో, ఆ తరువాత సౌలు, దావీదు, సొలొమోను రాజుల కాలము వరకు కూడా వారి శత్రుత్వము కొనసాగింది. ఈ ఫిలిష్తీయులు గ్రీకు దేశమునుండి వలస వచ్చారు. ముందు ఐగుప్తు వెళ్లారు. ఐగుప్తు రాజు వీరిని వెళ్లగొట్టినప్పుడు, వీరు కనాను దేశములో మధ్యధరా సముద్రం తీరాన నివాసములు ఏర్పరచుకున్నారు. 5 నగరాలు అక్కడ నిర్మించుకున్నారు. గాజా, అష్డోదు, అష్కేలోను, ఎక్రోను, గాతు. ఒక్కొక్క నగరానికి ఒక్కొక్క రాజు ఉన్నాడు.

సముద్రము మీద వ్యాపారములు చేసుకొంటూ వారు బ్రతికారు. వారి దేవుడు దాగోను ఒక సముద్ర దేవుడు. ఆయనకు పైన మనిషి శరీరం, క్రింద చేప శరీరం ఉంటాయి. ఈ దేవతకు వారు పూజలు చేసేవారు. మద్యం త్రాగి డాన్సులు వేసేవారు. నర బలులు చేసేవారు. ఇశ్రాయేలీయులను కూడా తమ బలులకు ఆహ్వానించారు. దేవుని మార్గము నుండి ఇశ్రాయేలీయులు తొలగిపోయారు. ఇశ్రాయేలీయుల ఆత్మీయ పరిస్థితి ఎలా ఉందో మనకు అర్థం కావటానికి రెండు వాక్యాలు చూద్దాము:

*మొదటిగా, న్యాయాధిపతులు 21:25*

*ఆ దినములలో ఇశ్రాయేలీయులకు రాజు లేడు; ప్రతి వాడును తన తన ఇష్టానుసారముగా ప్రవర్తించుచువచ్చెను. every man did that which was right in his own eyes.*

*రెండోదిగా న్యాయాధి పతులు 9:33.*

ఇక్కడ జెబులు అబీమెలెకు తో అంటున్నాడు: 'నీ చేతికి నచ్చినట్లు చేయి'. వాళ్ళ ఫిలాసఫీ ఏంటంటే, కంటికి నచ్చితే చాలు, చేసేయి చేయికి నచ్చితే చాలు, చేసేయి దేవుడు లేడు, ధర్మ శాస్త్రము లేదు. I don't care' దీనిని Pragmatism అంటారు.మన కంటికి నచ్చింది కదా, ఫలితాలు బావున్నాయి కదా, చేసేద్దాము. దీనిలో దేవునికి స్థానము లేదు. ఇశ్రాయేలీయులు అటువంటి ఆత్మీయ స్థితిలో ఉన్నారు. దీనిని సమ్సోను జీవితములో కూడా మనము చూస్తాము. తన కంటికి నచ్చింది చేశాడు, తన చేతికి నచ్చింది చేశాడు.

దేవుని గురించి, ఆయన వాక్యము గురించి ఆయన పట్టించుకోలేదు. ఇశ్రాయేలీయులు కష్టాల్లో ఉన్నప్పుడు మాత్రమే దేవుని గుర్తుచేసుకొని ఆయన సహాయము కోసము ప్రార్ధన చేశారు. ఫిలిష్తీయులు వారిని వేధిస్తున్నపుడు దేవుడు వారి ప్రార్ధన విన్నాడు. జొర్యా అనే పట్టణములో ఇద్దరు దంపతులు ఉన్నారు: మానోహ, అతని భార్య. మానోహ భార్యకు దేవుని దూత ప్రత్యక్షమయ్యాడు. ఈ దూత ఎవరంటే ప్రభువైన యేసుక్రీస్తే. ఇది ఒక Pre-Incarnate Apperance.అంటే బెత్లెహేము జన్మించక ముందు ప్రభువైన యేసు క్రీస్తు మానవులకు ప్రత్యక్షమైన సందర్భము. ఆ దూత ఆమెకు ఒక వాగ్దానము చేశాడు. నువ్వింత కాలము పిల్లలు లేకుండా ఉన్నావు. నువ్వు గర్భవతివై ఒక కుమారుని కంటావు. ఆ కుమారుడు దేవుని కొరకు ప్రత్యేక పరచబడతాడు. నాజీరు చేయబడతాడు. మద్యము త్రాగడు, అపవిత్రమైనవి తినడు, మృత దేహాలు ముట్టుకోడు, లైంగిక పాపాలు చేయడు, అతని తల మీద మంగల కత్తి పడదు.మనోహాతో కూడా దేవుని దూత కనిపించి అతనితో మాట్లాడాడు. అయితే అతను దేవుని దూత అని మనోహా గుర్తించలేకపోయాడు (న్యాయాధి 13:16). మానోహ, అతని భార్య దేవుని దూత ఎదుట ఒక రాతి మీద మేక పిల్లను అర్పణగా పెట్టారు. దేవుని దూత వారి ముందు ఒక అద్భుత కార్యము చేశాడు. అగ్నితో ఆ బలిపీఠమును మండించాడు. అగ్ని జ్వాలలలో  పరలోకమునకు తిరిగివెళ్ళాడు. దేవుడు నిర్ణయించిన సమయములో మానోహ దంపతులకు ఒక బిడ్డ జన్మించాడు. వారు అతనికి సమ్సోను అని పేరు పెట్టారు. సమ్సోనును దేవుడు ఆశీర్వదించాడు. అతనికి తన ఆత్మను ఇచ్చాడు, తన శక్తిని ఇచ్చాడు.

## 5. న్యాయాధిపతుల జీవితములలోని మంచి, చెడ్డ విషయాలు.

***సమ్సోను జీవితంలోని చెడ్డ విషయాలు.*** *మొదటిగా, సమ్సోనుకు తన చూపులే ప్రధానము. అయితే, సమ్సోను చేసిన మొదటి పని ఏమిటి? న్యాయాధి 14:1 చూద్దాము:*

*సమ్సోను తిమ్నాతునకు వెళ్లి తిమ్నాతు లో ఫిలిష్తీ యుల కుమార్తెలలో ఒకతెను చూచెను. ఇశ్రాయేలు దేశములో ఇప్పుడు జరుగుతున్న త్రవ్వకాల్లో ఈ తిమ్నాతు బయటపడింది (Tel Batash). ఫిలిష్తీయులు నాడు దాగోను దేవతకు నిర్మించిన ఆలయాలు స్థంబాలతో సహా ఈ త్రవ్వకాల్లో బయటపడుతున్నాయి. సమ్సోను ఈ తిమ్నాతుకు వెళ్ళాడు. అక్కడ ఒక యువతిని చూశాడు. సమ్సోను జీవితము చూపులతో మొదలయ్యింది. తల్లి దండ్రుల తో ఏమన్నాడంటే, నేను ఫిలిష్తీయులలో ఒక అమ్మాయిని చూశాను. ఆ అమ్మాయిని ఇచ్చి నాకు పెండ్లి చేయండి'. వారేమన్నారంటే, 'నువ్వు పెళ్లి చేసుకోవాలంటే, మన కమ్యూనిటీ లో ఎంతో మంది యువతులు ఉన్నారు.అన్యులను పెళ్లి చేసుకొని మనము వారితో సాంగత్యము చేయకూడదు' ఆ మాటలు సమ్సోనుకు నచ్చలేదు.'నీ అభిప్రాయముతో నాకు అనవసరం. నాకు ఆ అమ్మాయే కావాలి' అని తండ్రిని గద్దించాడు. వాళ్ళ అమ్మను అసలు పట్టించుకోలేదు. ఆమె దేవుని జ్ఞానము కలిగిన స్త్రీ. దేవుని దూతతో మాట్లాడిన స్త్రీ. తన భర్త కంటే ఎక్కువ గ్రహింపు కలిగిన స్త్రీ. అయితే, సమ్సోనుకు ఆమె సలహా వినే శ్రద్ధ, ఆసక్తి, వినయము, విధేయత లేవు. సమ్సోను యొక్క అవలక్షణము ఇక్కడ మనకు కనిపిస్తుంది.*

*అతడు మంచి స్త్రీల మాట వినడు, చెడు స్త్రీల మాట వింటాడు. ఆ స్వభావమే అతని కొంప ముంచింది. తల్లి దండ్రుల మాట వినకుండా సమ్సోను ఫిలిష్తీయుల యువతిని పెండ్లి చేసుకొన్నాడు.ఫిలిష్తీయలను ఓడించాలని దేవుడు పంపితే, సమ్సోను యుద్ధము చేయకుండా వారితో కాపురము చేస్తున్నాడు. ఈ రోజు మనం చేసే తప్పు కూడా అదే. లోకమును జయించండి అని దేవుడు మనల్ని పంపితే, మనము లోకముతో స్నేహము చేస్తాము, లోకస్తులతో కాపురము చేస్తాము. అపొస్తలుడైన పౌలు మనలను ప్రశ్నించాడు:*

*మీరు అవిశ్వాసులతో జోడుగా ఉండకుడి.*

*నీతికి దుర్ణీతితో ఏమి సాంగత్యము?*

*వెలుగునకు చీకటితో ఏమిపొత్తు?*

*క్రీస్తునకు బెలియాలుతో ఏమి సంబంధము?*

*అవిశ్వాసితో విశ్వాసికి పాలెక్కడిది?*

*దేవుని ఆలయ మునకు విగ్రహములతో ఏమిపొందిక? మనము జీవముగల దేవుని ఆలయమై యున్నాము; (2 కొరింథీ 6:14-16) క్యాంప్ బెల్ మోర్గాన్ ఒక సారి అన్నాడు: "The church did the most for the world when the church was least like the world" ప్రపంచములాగా ఉండాలి అనుకోబాకు, ప్రపంచానికి నువ్వు యెంత విభిన్నముగా ఉంటే నీ వాళ్ళ ప్రపంచానికి అంత ప్రయోజనం.*

సమ్సోను యెరూషలేము వైపు వెళ్లకుండా తిమ్నాతు వైపుకు వెళ్ళాడు. ఫిలిష్తీయులకు దగ్గరగా అతని జీవితం జరుగుకుంటూ వెళ్ళింది. తిమ్నాతు దగ్గర అతనికి ఒక కొదమ సింహం ఎదురుపడింది. దాని వీరోచితముగా చీల్చిచంపాడు. పెండ్లి విందు చేశాడు. ఫిలిష్తీయుల పెండ్లి విందులలో మద్యం ఏర్లుగా పారుతుంది. దేవుని చేత నాజీరు చేయబడిన వ్యక్తి కాబట్టి సమ్సోను మద్యానికి దూరముగా ఉండాలి, అన్యులతో సాంగత్యము చేయకూడదు. సమ్సోను తన నాజీరు వ్రతమును మరచిపోయాడు. వారికి 7 రోజులు పెండ్లి విందు ఇచ్చాడు. వారికి విప్పుడు కథలు చెప్పాడు. బలమైనదానిలోనుండి తీపి వచ్చెను,తిను దానిలోనుండి తిండి వచ్చెను కథ భావము చెప్పినవారికి 30 సన్నపు నారబట్టలు, దుస్తులు ఇస్తాననన్నాడు.సమ్సోను భార్య ద్వారా వారు ఆ విప్పుడు కథ భావము చెప్పారు. అప్పుడు అష్కెలోను నగరము వెళ్లి అక్కడ 30 మందిని చంపి వారి సొమ్మును దోచుకొని తన విప్పుడు కథ చెప్పిన వారికి ఆ బట్టలు ఇచ్చాడు. సమ్సోను ముందు తిమ్నాతు వెళ్ళాడు, అక్కడ నుండి అష్కెలోను వెళ్ళాడు. క్రమక్రమముగా తన స్వజనులకు, యెరూషలేముకు, దేవుని సన్నిధికి దూరముగా వెళ్ళిపోయాడు. అతనికి ఇశ్రాయేలీయులలో స్నేహితులు లేరు, అతని స్నేహితులందరూ ఫిలిష్తీయులే. వారికి విందులు చేస్తూ, విప్పుడు కథలు చెప్పుతూ, కట్నకానుకలు ఇస్తూ గడుపుతున్నాడు.దేవుని కోసము, దేవుని ప్రజల కోసం అతడు ఏ పనీ చేయటల్లేదు. సమ్సోను చేసిన పనులు ఆయన కోసమే. సమ్సోను దేవుని శక్తిని తన కోసము వాడుకున్నాడు. దేవుని వరములు తన కోరికలు తీర్చుకోవడానికి వాడుకున్నాడు.

*1 కొరింథీ 12 వ అధ్యాయము.*

*కృపావరములు నానావిధములుగా ఉన్నవి గాని ఆత్మ యొక్కడే.*

*మరియు పరిచర్యలు నానా విధములుగా ఉన్నవి గాని ప్రభువు ఒక్కడే. నానావిధములైన కార్యములు కలవు గాని అందరిలోను అన్నిటిని జరిగించు దేవుడు ఒక్కడే.*

*సమ్సోను దేవుని వరమును తన స్వార్థం కోసము వాడుకొంటున్నాడు. దేవుడు ఇచ్చిన శక్తిని ఇతరులను దోచుకొని సొమ్ము చేసుకొంటున్నాడు. దేవుడు ఆయనకు వరములు ఇచ్చింది ఇతరుల సొమ్ము దోచుకోమని కాదు.తన ప్రజలకు సేవ చేయమని.దిశా అత్యాచారములో నిందితులుగా ఉన్న 4 యువకులు ఎం కౌంటర్ లో చంపబడుట మనము చూశాము.ఎంత విచారకరం. దేవుడు ఆ నలుగురు యువకులను తన కోసము సృష్టించుకున్నాడు. ఆయనను తెలుసుకోవటానికి, ఆయనను సేవించటానికి వారికి జీవితము ఇచ్చాడు.అయితే ఆ జీవితాన్ని వారు ఇతరులను దోచుకోవటానికి, దొంగతనాలు  చేయటానికి, రేప్ లు చేయటానికి, మర్డర్లు చేయటానికి వాడారు.  అర్ధంతరంగా జీవితాలను ముగించారు. ఇక్కడ సమ్సోను దేవుని వరములను తన కోసం వాడుకున్నాడు. అతని జీవితం కూడా అర్ధంతరంగా ముగిసింది. 20 వచనము చూద్దాము. అతడు కోపించి తన తండ్రి యింటికి వెళ్లగా అతని భార్య అతడు స్నేహితునిగా భావించుకొనిన అతని చెలికాని కియ్యబడెను. ఇంత చేసి సమ్సోను భార్యను వదలి వేశాడు.*

తన భార్యను స్నేహితునికి ఇచ్చివచ్చాడు. తల్లి దండ్రులను ఎదిరించి ఆ యువతిని పెళ్లి చేసుకొన్నాడు, ఎంతో ఖర్చు పెట్టి వివాహ విందులు ఇచ్చాడు, భారీ కానుకలు అతిధులకు ఇచ్చాడు, అంత చేసి కోపము రాగానే తన భార్యను స్నేహితునికి వదలి వేశాడు. అతనిలో కమిట్మెంట్ లేదు. నిజమైన ప్రేమలో కమిట్మెంట్ ఉంటుంది. వైవాహిక జీవితములో మనకు అప్పుడప్పుడు కోపతాపాలు రావడం సహజమే. అయితే మన వివాహాలను కాపాడేది కమిట్మెంట్. కోపతాపాలు అణుచుకొని జీవిస్తాము. సమ్సోనులో అది లోపించింది. చూడగానే ఇష్టపడ్డాడు, ఇష్టపడగానే పెళ్లి చేసుకొన్నాడు, కోపం రాగానే భార్యను వదలివేశాడు. తిరిగి తన ఇంటికి వెళ్ళిపోయాడు.

సమ్సోనుకు అతని భావోద్వేగాలే ముఖ్యము. మనందరికీ భావోద్వేగాలు ఉంటాయి. మన వ్యక్తిత్వములో భావోద్వేగాలకు చాలా ప్రాముఖ్యత ఉంది. అయినప్పటికీ, భావోద్వేగాలకన్నా దేవుని యొక్క వాక్యం ముఖ్యము. మన భావోద్వేగాలను మనము కంట్రోల్ చేయాలి కానీ అవి మన నిర్ణయాలను కంట్రోల్ చేయకూడదు. యేసు ప్రభువు లో అనేక భావోద్వేగాలు మనము చూస్తాము. ఆయన కోపగించుకోవటం, కన్నీరు పెట్టడం, ఆశ్చర్య పోవడం మనం చూస్తాము. అయితే ఆ భావోద్వేగాలు ఆయనను నియంత్రించలేదు. సమ్సోను జీవితాన్ని దేవుని వాక్యము కన్నా అతని ఎమోషన్స్, అతని భావోద్వేగాలే ప్రభావితము చేయడం మనము చూస్తున్నాము.

సమ్సోను ఫిలిష్తీయల మీద అనేక విజయాలు సాధించాడు. దేవుడు అతనికి ఎంతో గొప్ప శక్తియుక్తులు ఇచ్చాడు. అతని శక్తి ఎలా ఉందంటే, అతనికి వేసిన ఇనుప సంకెళ్లను దారము వలె త్రెంచివేశాడు. ఒక గాడిద దవడ ఎముకను తీసుకొని 1000 మంది శత్రువులను సంహరించాడు. 16 వచనములో చూస్తే, సమ్సోను గొప్పలు చెప్పుకొంటున్నాడు, 'నా శక్తి చూడండి, ఒక గాడిద ఎముకతో వెయ్యి మందిని చంపాను' అంటున్నాడు. ఎప్పుడూ తన గురించి గొప్పలు చెప్పుకోవటమే తప్ప అతడు దేవుని స్తుతించడం, దేవునికి కృతజ్ఞతలు చెప్పడము మనకు కనిపించదు. 15:18 ఒక సారి అతనికి విపరీతముగా దాహము అయినప్పుడు దప్పికతో దేవునికి మొఱపెట్టాడు.దేవుడు ఒక గోతిని చీల్చి అతని దాహం తీర్చాడు. ఆ నీరు అతని బ్రతికించింది. 16:1 సమ్సోను ఒక సారి గాజా వెళ్ళాడు. అక్కడ ఒక వేశ్యను అతడు దర్శించాడు.

సమ్సోను నాజీరు చేయబడినవాడు. దేవుని కొరకు ప్రత్యేకముగా, పవిత్రముగా జీవించ వలసిన వాడు. అతడు వేశ్యల దగ్గరకు వెళ్ళకూడదు. అయితే సమ్సోను దేవుని ఆజ్ఞలను పూర్తిగా ఉల్లంఘించాడు. ఫిలిష్తీయులు అతనికొరకు మాటు వేశారు. గాజా తలుపులు బిగించారు. సమ్సోను తన శక్తితో ఆపట్టణపు తలుపులను ఊడబెరికాడు.వాటిని ఎత్తుకొని హెబ్రోను పట్టణము దగ్గర పారవేశాడు.

సామెతలు గ్రంథము 16:32 లోమనము చదువుతాము: పట్టణము పట్టుకొనువానికంటె తన మనస్సును స్వాధీన పరచు కొనువాడు శ్రేష్ఠుడు. తన చూపుకు నచ్చినదాని బట్టే అతని ప్రవర్తన ఉంది తప్ప దేవుని వాక్యము బట్టి లేదు.

ఈ రోజున మన ప్రపంచములో ఈ సమ్సోను సంస్కృతి చాలా బలముగా ఉంది. చాలా మంది సమ్సోను వలె జీవిస్తున్నారు. సమ్సోను తన కంటికి నచ్చింది చేశాడు, ఏ యువతి కనిపిస్తే ఆమె వైపుకు ఆకర్షించబడ్డాడు.ఈ రోజు చాలామంది వారి కంటికి ఏది నచ్చితే అది చేస్తున్నారు. నాస్తికులు ఎలా జీవిస్తున్నారు? దేవుడు లేడు, నా దృష్టికి ఏది నచ్చితే అది చేస్తాను. క్రైస్తవ సమాజములో కూడా సమ్సోను సంస్కృతి చాలా విస్తరించింది. సమ్సోను కు దేవుని మీద నమ్మకం ఉంది. 'దేవుని మీద నాకు నమ్మకం ఉంది . కానీ, బైబిల్ లో ఏముందో నా కనవసరము, దేవుని వాక్యము నేను పట్టించుకోవలసిన అవసరం లేదు, నా దృష్టికి ఏది నచ్చితే అది చేస్తాను' అది సమ్సోను స్వభావం. దాని నుండి మనము బయటపడాలి. ప్రభువైన యేసు క్రీస్తు దగ్గరకు వచ్చి, మన పాపములు ఒప్పుకొని, రక్షణ పొందాలి. ఆ తరువాత దేవుని వాక్యము ప్రకారము మనము జీవించాలి. అదే నేటి మా ప్రేమ సందేశముయినప్పటికి పశ్చాత్తాప పడువారిని క్షమించి, ఆయనతో ఉన్న సంబంధమును, నూతన పరచును అనే కార్యము దృఢపరచడమైనది. సమ్సోనును ఎంతో బలవంతుడుగా దేవుడు పుట్టిస్తే స్త్రీలను మోహించి తన బలాన్నంతా వారికే ధారపోసే దుర్బలుడయ్యాడు సమ్సోను. పైగా తల్లిదండ్రుల నియంత్రణ కూడా అతని మీద లేదు.

చివరికి దెలీలా అనే ఫిలిష్తీ స్త్రీని మోహించి ఆమెతో సహవసించి, అలా ఫిలిష్తీయులకు బందీగా చిక్కి, వాళ్ళు అతని కళ్ళు కూడా పెరికివేసేంత బలహీనుడయ్యాడు. కాకపోతే అంధుడై కూడా దేవుని సహాయంతో ఒక గుడి స్తంభాలు పడగొట్టడం ద్వారా వారి దేవాలయాన్ని కూల్చి వేలాదిమంది ఫిలిష్తీయులను ఒక్కసారిగా హతమార్చి సమ్సోను తన పగ తీర్చుకున్నాడు.

దేవుని కోసం, దేవుని ప్రజల కోసం ఎన్నో గొప్పకార్యాలు చేయడానికి పుట్టిన సమ్సోను అలా కేవలం తన పగ మాత్రం తీర్చుకొని చనిపోయాడు.

దేవుడిచ్చిన బలం తన సొంతమని అతను నమ్మడం, అతని తల్లిదండ్రులు కూడా అతన్ని సరిగ్గా నడిపించలేక పోవడమే అతని సమస్య అయ్యింది. శత్రువును గెలిచేవాడు బలవంతుడైతే, స్వీయనిగ్రహంతో తనను తాను గెలిచేవాడు మహా యోధుడని సమ్సోను తెలుసుకోలేకపోయాడు.

అత్యున్నతంగా కనిపించే పర్వతాల అసమానశక్తి రహస్యం, అదృశ్యంగా భూమి లోపల ఉండే వాటి పునాదుల్లో ఉంటుందన్న రహస్యం తమను తాము నిగ్రహించుకునేవారికి, తగ్గించుకునేవారికే తెలుస్తుంది. ఎంతో బలమున్న సమ్సోను నిర్వీర్యం కావడానికి అతని హృదయంలోని అపరిశుద్ధతే కారణమైంది.

## 6. న్యాయాధిపతుల జీవితమును ప్రభావితం చేసిన విషయాలు.

**యొఫ్తా జీవితమును ప్రభావితం చేసిన కొన్ని విషయములు.**

*ఇశ్రాయేలీయులు ఎదుర్కొన్న సంక్షోభ పరిస్థితి*

*యెఫ్తా సంక్షోభిత కాలంలో జీవించాడు. తోటి ఇశ్రాయేలీయులు సత్యారాధనను విడిచిపెట్టి సీదోను, మోయాబు, అమ్మోను, ఫిలిష్తీయ దేవతల్ని ఆరాధిస్తారు. అందుకే యెహోవా అమ్మోనీయుల, ఫిలిష్తీయుల చేతుల్లో తన ప్రజలు ఓడిపోయేందుకు అనుమతిస్తాడు, వారు ఇశ్రాయేలీయులను 18 సంవత్సరాలు అణచివేస్తారు. యొర్దానుకు తూర్పుతట్టున ఉన్న గిలాదు నివాసులు మరింత ఎక్కువగా కష్టాలననుభవిస్తారు.* చివరకు ఇశ్రాయేలీయులు తమ తప్పులు తెలుసుకుని, పశ్చాత్తాపంతో యెహోవా సహాయం కోసం మొరపెట్టుకోవడమేకాక ఆయనను సేవించడం మొదలుపెట్టి, తమ మధ్య నుండి అన్య దేవుళ్లను తొలగిస్తారు.— న్యాయాధిపతులు 10:6-16. అమ్మోనీయులు తమ గుడారాన్ని గిలాదులో వేశారు, ఇశ్రాయేలీయులు వారితో తలపడడానికి సమకూడారు. అయితే ఇశ్రాయేలీయులకు సైన్యాధిపతి లేడు. (న్యాయాధిపతులు 10:17, 18) మరోవైపు యెఫ్తా తన సొంత సమస్యలతో సతమతమౌతున్నాడు. స్వార్థపరులైన ఆయన సోదరులు ఆస్తిని చేజిక్కించుకోవడానికి ఆయనను తరిమేశారు. అందుకే యెఫ్తా గిలాదుకు తూర్పువైపుననున్న టోబు నగరానికి వెళ్లడంతో ఇశ్రాయేలీయుల శత్రువుల నుండి ఆయనకు ముప్పు వాటిల్లే పరిస్థితులు ఎదురయ్యాయి.*

బహుశా అణచివేసేవారివల్ల తమ ఉపాధిని కోల్పోయిన లేక వారి బానిసత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన “అల్లరిజనము” యెఫ్తాతో చేయి కలిపివుండవచ్చు. వారు ‘అతనితోకూడ సంచరించేవారు’ అంటే బహుశా ఆయన శత్రువులపై దాడి చేస్తున్నప్పుడు ఆయనతో కలిసి పోరాడేవారు. పోరాడడంలో యెఫ్తా కనబరచిన పరాక్రమంవల్ల లేఖనాలు ఆయనను “పరాక్రమముగల బలాఢ్యుడు” అని వర్ణిస్తున్నాయి. (న్యాయాధిపతులు 11:1-3) మరి, అమ్మోనీయులకు వ్యతిరేకంగా ఇశ్రాయేలీయులను ఎవరు నడిపిస్తారు?

“నీవు వచ్చి మాకు అధిపతివై యుండుము”

గిలాదు పెద్దలు యెఫ్తాను ఇలా వేడుకుంటారు: “నీవు వచ్చి మాకు అధిపతివై యుండుము.” ఆయన తన సొంత ఊరికి తిరిగి వెళ్లడానికి వారిచ్చే ఈ అవకాశాన్ని ఆయన వెంటనే అందిపుచ్చుకుంటాడని వారనుకుంటే పొరబడ్డట్టే. యెఫ్తా ఇలా అడుగుతాడు: “మీరు నాయందు పగపట్టి నా తండ్రి యింటనుండి నన్ను తోలివేసితిరే. ఇప్పుడు మీకు కలిగిన శ్రమలో మీరు నాయొద్దకు రానేల?” వారు యెఫ్తాను మొదట నిరాకరించి తర్వాత సహాయం కోసం ఆయన దగ్గరకు రావడం ఎంత అన్యాయమో కదా!— న్యాయాధిపతులు 11:4-7. యెఫ్తా ఒక షరతుపై గిలాదులో అధిపతిగా ఉంటానని చెప్తాడు. “యెహోవా వారిని నా చేతి కప్పగించిన యెడల నేనే మీకు ప్రధానుడనవుదును” అని యెఫ్తా ప్రకటిస్తాడు. వారికి విజయం లభిస్తే, యెహోవా మద్దతు వారికుందని రుజువౌతుంది.

అయితే ఆ విపత్తు సమసిపోయిన వెంటనే ప్రజలు దైవిక పరిపాలనను విడవకుండా చూడాలనే ఉద్దేశంతో యెఫ్తా అలా చెప్తాడు.— న్యాయాధిపతులు 11:8-11.

అమ్మోనీయులతో వ్యవహరించడం.

యెఫ్తా అమ్మోనీయులతో సమాధానపడడానికి ప్రయత్నిస్తాడు. వారి ఆగ్రహానికి కారణమేమిటో తెలుసుకోవడానికి ఆయన వారి రాజు దగ్గరికి దూతలను పంపిస్తాడు. వారు ఇశ్రాయేలీయులపై ఈ ఆరోపణ చేస్తారు: ఇశ్రాయేలీయులు ఐగుప్తు నుండి వస్తున్నప్పుడు అమ్మోనీయుల క్షేత్రాన్ని ఆక్రమించుకొన్నారు, వారు దాన్ని తిరిగి ఇచ్చేయాలి.— న్యాయాధిపతులు 11:12, 13. ఇశ్రాయేలీయుల చరిత్ర గురించి బాగా తెలిసిన యెఫ్తా అమ్మోనీయుల ఆరోపణల్ని త్రోసిపుచ్చుతాడు. ఇశ్రాయేలీయులు ఐగుప్తు నుండి వస్తున్నప్పుడు అమ్మోనుకుగానీ, మోయాబుకుగానీ, ఏదోముకుగానీ హానికలిగించలేదని, అంతేకాక ఇశ్రాయేలీయులు ఐగుప్తు నుండి బయలుదేరినప్పుడు వివాదాస్పదమైన ఆ ప్రాంతం అమ్మోనీయుల వశంలో లేదని ఆయన చెబుతాడు. ఆ తర్వాత అది అమోరీయుల వశంలోకి వచ్చింది, అయితే దేవుడు వారి రాజైన సీహోనును ఇశ్రాయేలీయుల చేతికి అప్పగించాడు. అంతేకాక, ఇశ్రాయేలీయులు ఆ ప్రాంతంలోనే 300 సంవత్సరాలు నివసించారు. మరైతే అమ్మోనీయులు ఎంతోకాలం గడిచిన తర్వాత ఆ ప్రాంతాన్ని అప్పగించమని ఎందుకు అడుగుతున్నారు?—న్యాయాధిపతులు 11:14-22, 26.

ఇశ్రాయేలీయుల బాధలకు ముఖ్య కారణమైన వివాదాంశం గురించి కూడా యెఫ్తా వివరిస్తాడు: సత్యదేవుడు ఎవరు? యెహోవానా లేక ఇశ్రాయేలీయులు ఆక్రమించుకున్న దేశపు దేవుళ్లా? కెమోషుకు నిజంగానే శక్తివుంటే, తన ప్రజల దేశాన్ని తిరిగి స్వాధీనపరచుకునేందుకు తన శక్తిని ఉపయోగించేవాడు కాదా? అందుకే, యెఫ్తా సహేతుకంగానే ఈ ముగింపుకు వస్తాడు: "న్యాయాధిపతియైన యెహోవా నేడు ఇశ్రాయేలీయులకును అమ్మోనీయులకును న్యాయము తీర్చును గాక."— న్యాయాధి11:23-27. యెఫ్తా పలికిన రాజీపడని మాటలను అమ్మోనీయుల రాజు ఒప్పుకోలేదు. "యెహోవా ఆత్మ యెఫ్తామీదికి రాగా, అతడు గిలాదులోను మనష్షేలోను సంచరించు[ను]." బహుశా ఆయన యుద్ధం కోసం పరాక్రమవంతుల్ని సమకూర్చడానికి అక్కడికి వెళ్లివుండవచ్చు.—న్యాయాధి 11:28.

యెఫ్తా మ్రొక్కుబడి.

దైవిక నిర్దేశాన్ని ఎంతగానో కోరుకుంటూ యెఫ్తా దేవునికి ఇలా మ్రొక్కుకుంటాడు: "నీవు నా చేతికి అమ్మోనీయులను నిశ్చయముగా అప్పగించినయెడల నేను అమ్మోనీయులయొద్దనుండి క్షేమముగా తిరిగివచ్చునప్పుడు, నన్ను ఎదుర్కొనుటకు నా యింటిద్వారమునుండి బయలుదేరి వచ్చునదేదో అది యెహోవాకు ప్రతిష్ఠితమగును; మరియు దహనబలిగా దాని నర్పించెదను." యెఫ్తా అడిగినట్లే దేవుడు ఆయనను ఆశీర్వదిస్తాడు.

యెఫ్తా అమ్మోనీయుల 20 పట్టణాలవారిని 'నిశ్శేషముగా హతం చేసి,' ఇశ్రాయేలీయులు శత్రువులపై గెలిచేందుకు సహాయం చేస్తాడు.— న్యాయాధిపతులు 11:30-33. యెఫ్తా యుద్ధం నుండి తిరిగివచ్చినప్పుడు, ఆయన ప్రియాతిప్రియమైన ఒక్కగానొక్క కూతురు ఆయనను కలవడానికి ఎదురొస్తుంది! "అతడు ఆమెను చూచి, తన బట్టలను చింపుకొని" ఇలా అన్నాడని ఆ వృత్తాంతం చెబుతోంది: "అయ్యో నా కుమారీ, నీవు నన్ను బహుగా క్రుంగచేసితివి, నీవు నన్ను తల్లడింపచేయువారిలో ఒకతెవై యున్నావు; నేను యెహోవాకు మాటయిచ్చి యున్నాను గనుక వెనుకతీయలేను."— న్యాయాధిపతులు 11:34, 35.

యెఫ్తా నిజంగానే తన కూతురిని బలివ్వబోతున్నాడా? లేదు. అలా చేయాలని యెఫ్తా అనుకుని ఉండకపోవచ్చు. కనానీయుల దుష్ట ఆచారాల్లో ఒకటైన అక్షరార్థ నరబలిని యెహోవా అసహ్యించుకుంటాడు. (లేవీయకాండము 18:21; ద్వితీయోపదేశకాండము 12:31) యెఫ్తా మ్రొక్కుకున్నప్పుడు దేవుని ఆత్మ ఆయనను నిర్దేశించింది, అంతేకాక యెహోవా ఆయన ప్రయత్నాలను ఆశీర్వదించాడు. యెఫ్తా చూపించిన విశ్వాసాన్నిబట్టి, దేవుని సంకల్పంలో ఆయన పోషించిన పాత్రనుబట్టి ఆయన గురించి లేఖనాల్లో ప్రశంసాపూర్వకంగా వ్రాయబడింది. (1 సమూయేలు 12:11; హెబ్రీయులు 11:32-34) కాబట్టి, ఆయన నరబలి లేక నరహత్య గురించి ఎంతమాత్రం ఆలోచించివుండడు. మరి యెఫ్తా యెహోవాకు వ్యక్తిని అర్పిస్తానని మ్రొక్కుకున్నప్పుడు ఆయన దేని గురించి ఆలోచించి ఉంటాడు?

యెఫ్తా తనను ఎదుర్కొనే వ్యక్తిని దేవుని సేవకే అంకితం చేయాలనే ఉద్దేశంతో అలా అనివుండవచ్చు. మోషే ధర్మశాస్త్రం ప్రకారం, వ్యక్తులను యెహోవాకు అంకితం చేస్తామని మ్రొక్కుబడి చేసుకోవచ్చు. ఉదాహరణకు, స్త్రీలు బహుశా నీరు తోడడం వంటి పనులు చేస్తూ ఆలయంలో సేవచేసేవారు. (నిర్గమకాండము 38: 8; 1 సమూయేలు 2:22) ఆ సేవ గురించిన వివరాలు అంతగా లేవు, అంతేకాక ఆ సేవ జీవితకాలంపాటు కొనసాగుతుందో లేదో కూడా వివరించబడలేదు. యెఫ్తా మ్రొక్కుకున్నప్పుడు బహుశా అలాంటి ప్రత్యేక సేవ గురించే ఆయన ఆలోచించి ఉండవచ్చు, ఆయన వాగ్దానం బహుశా జీవితాంతం కొనసాగే సేవకు సంబంధించినదై ఉండవచ్చని అనిపిస్తుంది.

యెఫ్తా కుమార్తె, అలాగే ఆ తర్వాతి కాలంలో, బాలుడైన సమూయేలు దైవభక్తిగల తమ తల్లిదండ్రుల మ్రొక్కుబడులను తీర్చడంలో సహకరించారు. (1 సమూయేలు 1:11) తన తండ్రి ఆ మ్రొక్కుబడి చెల్లించబడాలని ఎంత బలంగా నమ్మాడో, యెహోవాకు విశ్వసనీయురాలైన ఆరాధికురాలిగా యెఫ్తా కుమార్తె కూడా అంతే బలంగా నమ్మింది. అది గొప్ప త్యాగమే, ఎందుకంటే దానిని చెల్లించాలంటే ఆమె ఎన్నటికీ వివాహం చేసుకోకూడదు. ఆమె తన కన్యత్వం విషయమై విలపించింది ఎందుకంటే, ఇశ్రాయేలీయులందరూ తమ వంశం కొనసాగడానికి, స్వాస్థ్యము నిలుపుకోవడానికి సంతానం కలగాలని ఆశించేవారు. యెఫ్తా విషయంలోనైతే, ఆయన తన ప్రియమైన ఒక్కగానొక్క కూతురికి దూరమవ్వాల్సి ఉంటుంది.— న్యాయాధిపతులు 11:36-39.

## 7. నన్ను ప్రభావితం చేసిన గిద్యోను జీవితం.

***న్యాయాధిపతియైన గిద్యోను జీవితం నన్ను ప్రభావితం చేసింది. గిద్యోను జీవితం నన్ను ప్రభావితం చేయడానికి అతని జీవితంలో నేను గ్రహించిన విషయాలు తెలియజేస్తున్నాను.***

*"యెహోవా ఆత్మ గిద్యోనును ఆవేశించింది" అని దేవుని వాక్యము చెప్పుచున్నది (న్యాయాధిపతులు 6:34). అతడు వేసుకున్న వస్త్రముల వలె పరిశుద్ధాత్మ గిద్యోను మీదకు వచ్చెను. అప్పుడు గిద్యోను శక్తినొంది బూరనూది యుద్ధమునకు వెళ్ళాడు. 32,000 మంది ఆయనతో పాటు యుద్ధము చేయుటకు వచ్చారు. కాని జనులు చాలా ఎక్కువ మంది ఉన్నారని ప్రభువు చెప్పారు (న్యాయాధిపతులు 7:2). వారందరు పూర్ణహృదయులు కానందున దేవుడు వారందరిని కోరుకోలేదు. గనుక భయపడే వారందరిని ఇంటికి తిరిగి వెళ్లమని గిద్యోను చెప్పాడు. ప్రభువు మనతో కూడా అదే చెప్తున్నాడు. "నీవు అపవాదికి భయపడుతున్నావా? ఎవరైనా నిన్ను బయల్జెబూలని, మతభ్రష్టుడని, అబద్ధప్రవక్తవని పిలుస్తారని భయపడుతున్నావా? అయితే ఇంటికి వెళ్లిపో. ప్రభువును సేవిస్తూ నీ సమయాన్ని వృథా చేసుకోకు". 22,000 మంది ఆ రోజు ఇంటికి వెళ్లారు. 10,000 మంది ఉండిరి (న్యాయాధిపతులు 7:3). జనులు ఇంకా ఎక్కువగా ఉన్నారని దేవుడు చెప్పెను. వీరు కూడా పూర్ణహృదయులు కారు. వారిలో ఎక్కువ మంది తమ సొంత విషయాలను చూచుకునే వారిగా ఉండిరి గనుక వారిని తీసివేయవలసి యుండెను. నీళ్లయొద్దకు వారిని దిగజేయుము అక్కడ వారిని శోధించెదను(న్యాయాధిపతులు 7:4).*

వారు నీటియొద్దకు వచ్చినప్పుడు వారిలో ఎక్కువ మంది శత్రువు గురించి మరిచిపోయి తమ తలలను నీటిలో పెట్టి త్రాగడం మొదలుపెట్టిరి. అనేకమంది క్రైస్తవులు అలాగే ఉన్నారు. వారు లోకములో ఉన్న ఆకర్షణీయమైన వాటిని చూచినప్పుడు వారు ప్రభువును ఆయన పోరాటములను మరచి ధనమును వెంటాడుటకు నిమగ్నమైపోతారు. ఆ దినమున గిద్యోను సైనికులలో 9700 మంది అనర్హులైరి.

300 మంది మాత్రమే మిగిలిరి. వీరు నీళ్ల యొద్దకు వచ్చినప్పుడు, శత్రువు కొరకు మెళకువగా చూస్తూ, వారి దప్పిక తీర్చుకోవడానికి మాత్రము కావలసిన నీటిని తమ చేతులతో గతికిరి. డబ్బును, భౌతిక సంబంధమైన వాటిని ఉపయోగించినను, వాటికి ప్రాముఖ్యతనివ్వని విశ్వాసులకు వీరు సాదృశ్యముగా ఉన్నారు. వారు తమ జీవనము కొరకు తమ ఉద్యోగాలను నమ్మకముగా చేయుదురు. మిగిలిన సమయములో ప్రభువు కొరకు చేయగలిగిన దానిని వారు చేయుదురు. ఇటువంటి వారు నాకు కావలెను అని దేవుడు చెప్తున్నాడు. ఆ రోజున ఆ సైన్యములో 300 మంది మాత్రమే మిగిలిరి. మొదట్లో ఉన్న 32,000 మందిలో ఒక్క శాతం కంటే తక్కువ. జీవమునకు పోవు మార్గము ఇరుకు, దాని కనుగొను వారు కొందరే కావున ఆ శాతము ఎప్పుడూ తక్కువగానే ఉండును. ఆరు లక్షలమందిలో ఇద్దరే (యెహోషువ మరియు కాలేబు) వాగ్దాన దేశమును చేరుకొనిరి. కాని ఆ కొందరితోనే ప్రభువు సంతోషిస్తున్నాడు.

గిద్యోను తన సైన్యమును వంద మంది గల మూడు గుంపులుగా విభజించెనని మనము న్యాయాధిపతులు 7:16 లో చదువుతాము. ప్రతి వ్యక్తి ఒక బూరను, దివిటీ కలిగియున్న ఒక కుండను పట్టుకొనెను. వెలుగు కనబడునట్లు వారు ఆ కుండను పగులగొట్టి అటు తరువాత బూరను ఊదిరి. మన జీవితము మరియు పరిచర్య ఎలా ఉండవలెనో అను దానికి ఇది ప్రతీకగా ఉన్నది. మనమందరము మంటి కుండలమే కాని మన మంటి ఘటములలో దేవుని మహిమ అను ఐశ్వర్యమును కలిగియున్నాము *(2 కొరింథీ 4:6,7)*. కాని ఈ మంటి ఘటము అనేక శ్రమల ద్వారా(అంటే యేసు యొక్క మరణానుభవము) విరుగగొట్టబడవలెను. అప్పుడే వెలుగు ఇతరులకు కనబడును(2 కొరింథీ 4:7-11). లేని యెడల ఆ వెలుగు మన లోపలే ఎప్పటికీ మరుగైయుండును. పౌలు ఈ విషయం వ్రాసినప్పుడు, పగులగొట్టబడినప్పుడు మాత్రమే వెలుగును కనుపరిచే మంటి కుండలను మోస్తున్న గిద్యోను యొక్క సైన్యమును తన మనస్సులో కలిగియుండెను. మన లోపల ఉన్న క్రీస్తు, జీవమనే వెలుగు ద్వారా ప్రకాశించునట్లు దేవుడు మనలను అనేక పరిస్థితుల ద్వారా విరుగగొట్టుటకు చూస్తున్నాడు. బూరను ఊదుట, మనము సిగ్గుపడకుండా దేవుని మహిమను ఆయన వాక్యమును ప్రకటించుటకు సాదృశ్యముగా నున్నది. అటువంటి స్త్రీ పురుషుల కొరకు దేవుడు ఈ దినమున చూస్తున్నాడు. గిద్యోను యుద్ధానికి వెళ్లేముందు ప్రభువు అతనితో, నీకు పోవుటకు భయమైనయెడల నీవు దండునకు దిగిపోయి వారు చెప్పుకొనుచున్న దానిని వినుము అని చెప్పాడు(న్యాయాధిపతులు 7:10,11).

*గిద్యోను అక్కడకు దిగివెళ్లినప్పుడు వారందరూ అతనికి సైన్యమునకు భయపడిరని అతడు విన్నాడు. మీరు ఈ రోజున అపవాది యొక్క పాళెమునకు వెళ్లి చూస్తే వారు యేసుకు మరియు ఆయనను అనుసరించేవారికి భయపడుతున్నారని మీరు వింటారు. సాతానుతో యుద్ధము చేయడానికి అది మనలను ప్రోత్సహించాలి.*

*అపవాది యేసుకు భయపడతాడు. మనము నిజమైన శిష్యులమైతే అతడు మనకు కూడా నిజంగా భయపడతాడు. గనుక అతడు మనలను భయపెట్టడానికి ప్రయత్నించినప్పుడు మనమతని బలమును ప్రశ్నించాలి.*

*న్యాయాధిపతుల గ్రంధంలో గిద్యోను వివరాలు :*

*నాయకుడైన గిద్యోను 6:1—8:35*

*గిద్యోను ఒక గుర్తును కోరడం 6:11-23*

*గిద్యోను రెండవ గుర్తును కోరడం 6:36-40*

*మిద్యానువారిని గిద్యోను ఓడించడం 7:8-21*

*గిద్యోను ఒక విగ్రహం చేయడం 8:22-27*

*గిద్యోను మరణం 8:28-35.*

## 8. గిద్యోను జీవితముతో నా జీవితమును పోల్చగలను.

***గిద్యోను జీవితంలోని కొన్ని విషయాలతో నా జీవితంలోని అనుభవాలను పోల్చగలను అవి :***

*(1). అంగీకరించబడినజీవితం:-6:17-21.*

*అందుకతడునాయెడల నీకు కటాక్షము కలిగినయెడల నాతో మాటలాడుచున్న వాడవు నీవే అని నేను తెలిసి కొనునట్లు ఒక సూచన కనుపరచుము. దేవుడు గిద్యోను అర్పణ అంగీకరించాడు.*

***దేవుడు తన ఉన్నతమైన పరిచర్య కొరకు నా జీవితాన్ని అంగీకరించాడు. ఘనమైన ఆయన సేవలను చేయడానికి నాకు అర్హతను ఇచ్చాడు. కృపను అనుగ్రహించాడు. యోగ్యునిగా చేశాడు. సంఘ పరిచర్య లోను మరియు సువార్త పరిచర్య లోనూ కృపను చూపుతున్నాడు. ఆయన సాధనముగా బలపరిచి వాడుకుంటున్నాడు.***

***(2).** సాక్ష్యంతో కూడిన జీవితం:- 6:25-28.*

*ఆ రాత్రే దేవుడు గిద్యోనుకు ఒక సవాలునిచ్చాడు, దేవుని కొరకు ఒక బలిపీఠం కట్టుట మాత్రమే కాదు, తన తండ్రి కట్టిన బయలు దేవతా స్థంబాన్ని నరికి వేయమన్నాడు,ఇంటిలో ఎదో ఒకటి వుండాలి, రెండు తలంపుల మధ్య,రెండు స్థలాలలో ఉండరాదు, ఒక ఖచ్చితమైన నిర్ణయానికి రావాలి,మార్పు చెందిన రాత్రే, తన జీవితంలో తన ఇంటిలో లోక సంభందమైనవి పడగొట్టా గలగాలి.*

*ప్రభువు కొరకై తెగింపు కావాలి, ఎవరికీ భయపడక, రోషము పూని కార్యాలు చేయాలి, కులము అనే దేవత స్థంబాలు, ఆచారాలు అనే బలిపీఠములు ,వాక్యానికి బిన్నమైన భోదలు అనే దేవతా స్తంబాలు, పడగొట్టుటకు సిద్దంగా వున్నామా?మనం ప్రభువు వారం అని ప్రపంచానికి తెలియాలి.*

***నా వ్యక్తిగత ఆధ్యాత్మిక జీవితంలో ప్రభువు కొరకు శ్రమలు కలిగినా, సువార్త సేవలో అభ్యంతరాలు ఎదురైనా, పరిచర్యలో అభ్యంతరం కలుగచేసే వారు ఉన్నా, ఇంకా ఎన్నో విధాలుగా ప్రతికూల పరిస్థితులు ఎదురవుతున్నాయి కూడా అయినప్పటికీ దేవునికి ఇష్టం లేని వాటిని తొలగించుకొని, అవరోధాలను లక్ష్యపెట్టక ముందుకి సాగే బలమును మరియు సామర్ధ్యమును దేవుడు అనుగ్రహిస్తున్నాడు.***

*(3). ఆత్మతో నిండిన జీవితం:- 6:33-40 చందవండి...పరిశుద్దాత్మ తో నడిపింప బడిన వాడు, గిద్యోను, భక్తుల శక్తి రహస్యం ఇదే ప్రియులారా! నేటి దినములలో పనివారికి కొదువ లేదు. కాని ఆత్మతో నడిపింప బడుతున్న వారు చాల తక్కువ. పరిశుద్దత్ముడు మన హృదయాలలో కుమ్మరింప బడ్డాడు కాని పరిశుద్దాత్మ స్వతంత్రత క్రింద ఎందరం వున్నాం? మనుష్యులను సంతోషపెట్టుటలో తలమునకలయ్యాము.* ***దేవుడు తన ఆత్మతో నన్ను నింపి వాడుకుంటున్నాడు. బలహీనుడనైనా నన్ను ఆత్మ బలము చేత నింపి తన పాత్రగా వాడుకుంటున్నాడు. శక్తి చేత మరియు బలము చేత కాదు గాని దేవుని ఆత్మ తోనే దేవుని పని చేయగలుగుతున్నాను.***

యెహోవా గిద్యోనుతో సైన్యాన్ని సమకూర్చమని చెప్పినప్పుడు గిద్యోను 32,000 మంది యోధులను సమకూర్చాడు. అయితే ఇశ్రాయేలీయులకు వ్యతిరేకంగా ఉన్న సైన్యంలో 1,35,000 మంది పురుషులు ఉన్నారు. అయినా యెహోవా గిద్యోనుతో 'నీకు చాలామంది పురుషులున్నారు' అని అన్నాడు.

ఒకవేళ ఇశ్రాయేలీయులు యుద్ధాన్ని జయిస్తే, వాళ్ళు తమకై తామే జయించామని అనుకోవచ్చు. యుద్ధంలో జయించడానికి తమకు యెహోవా సహాయం అవసరం లేదని వాళ్ళు అనుకోవచ్చు. అందుకే యెహోవా గిద్యోనుతో, 'యుద్ధం చేయడానికి భయపడే వాళ్ళందరినీ ఇళ్ళకు వెళ్ళమని చెప్పు' అన్నాడు. గిద్యోను అలా చెప్పినప్పుడు, 22,000 మంది వెళ్ళిపోయారు. అప్పుడు ఆయన దగ్గర 1,35,000 మందితో పోరాడడానికి కేవలం 10,000 మంది మాత్రమే మిగిలారు.

యెహోవా మళ్ళీ గిద్యోనుతో 'నీ దగ్గర ఇంకా ఎక్కువమందే ఉన్నారు' అన్నాడు. కాబట్టి వాళ్ళందరిని నీళ్ళు త్రాగడానికి వాగు దగ్గరకు తీసుకెళ్ళి, నీళ్ళవరకూ ముఖం పెట్టి త్రాగేవారిని ఇంటికి పంపించమని యెహోవా గిద్యోనుకు చెప్పాడు. 'నీళ్ళు త్రాగుతున్నప్పుడు తమ చుట్టూ జరుగుతున్నవాటిని గమనించే 300 మంది పురుషులతోనే నేను నీకు విజయాన్ని కలుగజేస్తాను' అని యెహోవా వాగ్దానం చేశాడు. గిద్యోను చాలా పిరికివాడు. 'నేను, నా కుటుంబం' అన్న పరిధిని మించి ఆలోచించలేని అత్యంత సామాన్యుడు.

ఎంతో క్రూరులైన మిద్యానీయులనే శత్రువులు ఇశ్రాయేలీయులను వేధిస్తున్న గడ్డు కాలమది. దేవుడొక శూరున్ని లేపి అతని ద్వారా తమకు ముక్తి కలిగిస్తాడని గిద్యోనుతో సహా ఇశ్రాయేలీయులంతా ఎదురు చూస్తున్నాడు. అయితే 'ఆ శూరుడివి నీవే!' అన్నాడు.

రిచర్డ్ ఫెయిన్‌మెన్ అమెరికా అంతరిక్ష విజయాలకు పితామహుడు, 1965లో భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి గ్రహీత. అతని చిన్నప్పటి స్కూల్ రికార్డ్స్ తిరగేస్తే, క్లాస్‌లో అతనికి గొప్ప మార్కులేమీ వచ్చేవి కావని, అప్పట్లో అతని ఐక్యూ కూడా తక్కువేనని వెల్లడైంది. మరి ఇంతటి వాడెలా అయ్యాడని అంతా ఆశ్చర్యపోతూంటే 'నాకవేవీ గుర్తు లేదు. నేను దేవుని ప్రత్యేకమైన సృష్టినన్నదొక్కటే నాకెప్పుడూ గుర్తుంటుంది. నన్ను ముందుకు నడిపిస్తుంది' అని జవాబిచ్చాడాయన.

దేవుడన్నాడు, "యెహోవానైన నేను, మార్పులేని వాడను"! (మలాకి 3:6). అప్పుడు దేవుని ఆత్మ గిద్యోనుపై దిగి వచ్చింది. మిధ్యానీయులపై యుద్ధము చేయడానికి ఇశ్రాయేలు గుంపులను పోగుచేయడానికి అతడు దూతలను పంపించాడు. "అప్పుడు యెరుబ్బయలు, అనగా గిద్యోనును, అతనితోనున్న జనులందరును, వేకువను లేచి, హీరోదు బావి వద్ద దిగగా: లోయలోని మోరే కొండకు ఉత్తరముగా, మిధ్యానీయుల దండుపాలేము, వారికి కనబడెను. యెహోవా, నీతోనున్న జనులు ఎక్కువ మంది, నేను వారి చేతికి మిధ్యానీయులను అప్పగించతగదు, ఇశ్రాయేలీయులు నా బాహుబలము నాకు రక్షణ కలుగచేసి కొనెననుకొని, నా మీద అతిశయించుదరేమో.

కాబట్టి, నీవు ఎవరు భయపడి వణుకుచున్నడో, వాడు త్వరపడి, గిలాదు కొండవిడిచి తిరిగి వెళ్లవలేనని, జనులు వినునట్టుగా ప్రకటించుమని గిద్యోనుతో సెలవిచ్చెను. అప్పుడు జనులలో నుండి ఇరువది రెండు వేలమంది తిరిగి వెళ్ళిపోయిరి; మరియు ఇంకా అక్కడ పదివేల మంది మిగిలారు" (న్యాయాధిపతులు 7:1-3). దేవుడు గిద్యోనుతో అన్నాడు, "నీతో నున్న జనులు ఎక్కువ మంది." వెళ్లి చెప్పు, "ఎవడు భయపడి వణుకుచున్నాడో, వాడు తిరిగి వెళ్ళవలెను" (న్యాయాధిపతులు 7:3). ఇరవై రెండు వేలమంది తిరిగి వెళ్ళిపోయారు. పదివేలమంది గిద్యోనుతో ఉన్నారు. అదే మనకు జరిగింది. మనము లీ కొంటే జూనియర్ పాఠశాలలో కలుసుకునేటప్పుడు మన సంఖ్య 1,100 మంది వరకు వెళ్ళింది. కాని వారిలో చాలామంది యేసు నిమిత్తము వారి జీవితాలు త్యాగము చేయడానికి భయపడ్డారు. ఇతరులు "వినోదము" కొరకు సంయోగము కొరకు – మత్తు పదార్థాల కొరకు వెళ్ళిపోయారు. వెళ్ళిపోయిన వారు యేసుచే విట్టువాని ఉపమానములో వివరింపబడ్డారు. ఆ ఉపమానము లూకా 8:10-15 లో వివరింపబడింది. మొదటి రకము వారు దేవుని వాక్యము వింటారు, సాతాను వచ్చి వారి హృదయములలో నుండి వాక్యమును ఎత్తుకొనిపోతుంది "నమ్మి రక్షింపబడకుండునట్లు" (లూకా 8:12). ప్రతివారము అది చూస్తాము. వారు వచ్చి ప్రసంగము వినకుండా ఐపాడ్ చూస్తారు. లేకపోతే కళ్ళు మూసుకొని ఏదో ఆలోచిస్తారు. దేవుని వాక్యము వారికి ఏమంచి చేయదు, ఎందుకంటే వారి హృదయాలలో నుండి దేవుని వాక్యమును సాతాను ఎత్తుకోనిపోడానికి అనుమతిస్తారు.

**9.ఈ బైబిల్ స్టడీ ద్వారా నేర్చుకున్న విషయాలు.**

*1. న్యాయాధిపతుల దినములలో నున్న పరిస్థితులు Judg,1,1-3,6; 2. ఇశ్రాయేలీయులను శ్రమపరచిన రాజ్యములు, Judg,3,7-16,31; 3. విగ్రహారాధన, దేశీయ అంతర్గత యుద్ధము Judg,17,1-21,25*

*కొన్ని క్లుప్త వివరములు: పరిశుద్ధ గ్రంథములో 7వ పుస్తకము ; అధ్యాయములు 21; వచనములు 618; చరిత్రకు సంబంధించిన వచనములు 585; నెరవేరిన ప్రవచనములు 33; ప్రశ్నలు 92; దేవుని ప్రత్యేక సందేశములు 23; ఆజ్ఞలు 71; హెచ్చరికలు 26; వాగ్దానములు 5.*

*న్యాయాధిపతులు 17 నుండి 21 వరకు ఉన్న అధ్యాయములు ఈ పుస్తకము యొక్క తుది కూర్పుగా చెప్పవచ్చును. దేవుని విడిచి స్వంత మార్గములకు తిరిగి ఇశ్రాయేలీయుల అంతర్గత కలహమును, క్రమశిక్షణను మీరిన భయంకర స్థితిని మనము చూస్తున్నాము. న్యాయాధిపతులు 19లో చూచిన విధముగా క్రమశిక్షణలేని హీనమైన జీవితము బైబిలులోని వేరే భాగములలో ఎక్కడైనా చూడవచ్చునా అని సందేహముగా ఉన్నది. పాపము ఎక్కువైన స్థలములో దేవుని కృప కూడా ఎక్కువగుట అనే దేవుని సత్యమును జరిగిన సంగతుల మూలముగా మనము అర్థము చేసుకొనవచ్చును.*

*హెబ్రీ పరిశుద్ధ గ్రంథములో ఈ పుస్తకమునకు ఇవ్వబడిన పేరుకు తెలుగు తర్జుమాయే "న్యాయాధిపతులు". హెబ్రీ పరిశుద్ధ గ్రంథములో "షో పెట్రీమ్" అను పేరునకు న్యాయాధిపతి, ఏలువాడు, విమోచకుడు, రక్షకుడు అను అర్థాలు ఉన్నవి.*

గ్రీకు బైబిలులో వాడబడిన "క్రిట్టాయి" అను పేరునకు కూడ న్యాయాధిపతులని అర్థము. " ఓటమిపుస్తకము" అని కూడా ఈ పుస్తకమును పిలుస్తారు. న్యాయాధిపతుల పరిపాలనా కాలము: యెహోషువ మరణకాలంలో కూడా కనానులో ఆక్రమించుకొనవలసిన ప్రాంతములు ఇంకను అనేకం ఉండినవి.

యెహోషువ క్రీ.పూ. 1390లో మరణించెను దానికి సుమారు 10 సంవత్సరములకు ముందు అంటే క్రీ.పూ. 1380 నుండి సుమారు. క్రీ.పూ. 1045 వరకు ఉన్న 335 సంవత్సరముల చరిత్రను ఈ న్యాయాధిపతుల గ్రంథము వివరించుచున్నది. ఒత్నీయేలు నుండి సంసోను వరకు 13 మంది, 1 సమూయేలులో మనము చూస్తున్న ఏలీ, సమూయేలు, యోవేలు, అబీయా అను నలుగురును చేర్చినయెడల మొత్తం 17 మంది. ఇశ్రాయేలులో న్యాయాధిపతులుగా పరిపాలన చేసిరి. సమూయేలు పుస్తకములో జరిగిన సంభవముల కాలమైన 30 సంవత్సరములను చేరిస్తే మొత్తము సుమారు 365 సంవత్సరములు ఇశ్రాయేలులో న్యాయాధిపతుల పరిపాలనా కాలమగును.

ఉద్దేశ్యము: దేవుడు పాపమును శిక్షించును అనేది ఖచ్చితము. అయినప్పటికి పశ్చాత్తాప పడువారిని క్షమించి, ఆయనతో ఉన్న సంబంధమును, నూతన పరచును అనే కార్యము దృఢపరచడమైనది.

తన ప్రజలను రక్షించటానికి దేవుడు న్యాయాధిపతులను పంపాడు. కాలము సంపూర్ణమయినప్పుడు దేవుడు తానే మనమధ్యకు ఒక న్యాయాధి పతిగా వచ్చాడు. ఈ 14 మంది న్యాయాధి పతులు బలహీనులు, అసంపూర్ణులు, పాపాలు చేసిన వారు. యేసు క్రీస్తు బలవంతుడైన, పరిపూర్ణుడైన, పాపములేని న్యాయాధిపతి. ఆయన మనలను విమోచించి, రక్షించి, విజయము అనుగ్రహించాడు. 'అయినను మన ప్రభువైన యేసుక్రీస్తు మూలముగా మనకు జయము అనుగ్రహించుచున్న దేవునికి స్తోత్రము కలుగును గాక' (1 కొరింథీ 15:57). ఇశ్రాయేలీయుల నైతిక పతనము వారి దేశాన్ని సైనికముగా బలహీనపరచింది. వారి శత్రువులు వారిని మొత్తి బాధపెట్టినప్పుడు, దేవునికి మొఱ్ఱ పెట్టారు. దేవుడు వారిని కరుణించి న్యాయాధిపతులను పంపి వారిని విడిపించాడు. యెహోషువ కాలము (క్రీ.పూ 1398) నుండి దావీదు కాలము (క్రీ. పూ 1043) ల మధ్య దాదాపు 350 సంవత్సరాల కాలములో దేవుడు 14 మంది న్యాయాధిపతులను ఇశ్రాయేలీయులకు అనుగ్రహించాడు. ప్రజలకు విశ్వాసము లేకపోయినప్పుడు కూడా దేవుడు తన నమ్మకత్వాన్ని వారి పట్ల చూపించాడు. తరువాత ఇశ్రాయేలుగా పిలువబడిన కనాను దేశము దేవునిని ద్వేషించువారు అనేక రాజ్యములుగా నున్న కనానును లోపరచుకొనుటకు దేవుడు ఇశ్రాయేలీయులకు సహాయము చేసెను. వారు దేవునికి లోబడనందున ఆదేశమును పోగొట్టుకునే పరిస్థితులలో వారున్నారు. ముఖ్య వచనములు: న్యాయాధిపతులు 17:6.

ముఖ్యమైన వ్యక్తులు: ఒత్నీయేలు, యెహూదు, దెబోరా, గిద్యోను, అబీమెలెకు, యెఫ్తా, సంసోను, దెలీలా. పుస్తకము యొక్క ప్రత్యేక: ఇశ్రాయేలు దేశములో మొట్టమొదటి అంతర్గత యుద్ధమును తెలియజేయుచున్నది. కాదేషు, కాదేషు-బర్నేయ, మెరిబా కాదేషు అనే పేర్లన్నీ ఇశ్రాయేలు చరిత్రలో ఒక ప్రాముఖ్యమైన పట్టణాన్ని ాచిస్తున్నాయి, ఇది ఎదోము ప్రాంతానికి దగ్గరగా ఇశ్రాయేలు దక్షిణ భాగంలో ఉంది. కాదేషు పట్టణం ఒక నీటి ఊటగా ఉండేది. సీను ఎడారి మధ్యలో నీరు, సారవంతమైన నేల ఉన్న స్థలం. కనాను భూభాగాన్ని వేగు చూడడానికి మోషే కాదేషు బర్నేయ నుండి వేగులను పంపించాడు. ఇశ్రాయేలీయులు అరణ్యంలో సంచారం చేస్తున్న సందర్భంలో ఇది ప్రసిద్ధమైన మజిలి. కాదేషు బర్నేయలో మిర్యామును సమాధి చేసారు. మెరిబా కాదేషు వద్ద ఇశ్రాయేలీయులకు నీరు పొందడానికి దేవుడు చెప్పిన విధంగా నీరున్న బండతో మాట్లాడడానికి బదులు ఆ బండను కొట్టడం ద్వారా మోషే దేవునికి అవిధేయుడయ్యాడు."కాదేషు" అనే పేరు హెబ్రీ పదం నుండి తీసుకోబడింది, అంటే "పవిత్రం" లేక "ప్రతిష్టితం" అని అర్థం. న్యాయాధిపతులు గ్రంథకర్త సమూయేలు ప్రవక్త. ఇది క్రీ.పూ. 1000 సం.ల కాలంలో రాయబడింది. దీనిలో ఇశ్రాయేలు గోత్రాలకు న్యాయం తీర్చిన నాయకులు, వారిచేత దేవుడు జరిపించిన అద్భుతాలు, దేవుని మీద తన ప్రజలు తరచుగా చేసిన తిరుగుబాట్లు, వాటి ఫలితంగా వచ్చిన బాధలు, వారి పశ్చాత్తాపం, దేవుని మహాకరుణ, మొదలగు విషయాలు రాయబడ్డాయిఅధ్యాయము

## 10. అవగాహన ముగింపు.

విషయము

*1 ఇశ్రాయేలీయులు యెరూషలేము, హోరేబు, ఇతర ప్రాంతములను పట్టుకొనుట*

*2 ఇశ్రాయేలు గద్దింపు, ఓటమి*

*3 ఇశ్రాయేలీయుల విగ్రహారాధన, దాసత్వము, ఒత్నీయేలు, ఏహూదు, షమ్గరు ద్వారా విడుదల,*

*4 దెబోరా మరియు బారాకు ప్రజలను కనానీయుల చేతి నుంచి విడిపించుట*

*5 దెబోరా మరియు బారాకుల కీర్తన*

*6 మిద్యానీయుల ద్వారా హింసలు, గిద్యోను ను ఏర్పరచుకొనుట, బయలు బలిపీఠము ధ్వంసము చేయుట,*

*7 గిద్యోను 300 మందిని ఏర్పరచుకొని మిద్యానీయులను జయించుట*

*8 జెబహును సల్మున్నాను పట్టుకొనుట, గిద్యోను ఎఫోదు, మరణము, 40 సంవత్సరముల సమాధానము*

*9 అబీమేలెకు రాజగుటకు కుట్ర చేయుట, 3 సంవత్సరముల తరువాత పడిపోవుట, షెకెము*

10 తోలా, యాయీరు, యెఫ్తా. ఫిలిష్తీయులు, అమ్మోనీయులు ఇశ్రాయేలీయులను బాధించుట

11 గిలాదు వారితో యెఫ్తా నిబంధన

12 యెఫ్తా, ఎఫ్రాయిమీయులతో యుద్ధము, యెఫ్తా మరణము, ఇబ్సాను, ఏలోను, అబ్దోను

13 ఫిలిష్తీయులు ఇశ్రాయేలీయులను బాధించుట, సమ్సోను జననము

14 సమ్సోను వివాహము, పొడుపుకథ

15 సమ్సోను ఫిలిష్తీయుల పంటలను కాల్చివేయుట

16 సమ్సోను మరియు దెలీలా, సమ్సోనును పట్టుకొనుట, అతని మరణము

17 మీకా విగ్రహారాధన

18 దానీయులు లాయిషులో స్థిరపడుట, మీకా విగ్రహములను తీసికొనిపోవుట

19 లేవీయుడి ఉపపత్నిని అవమానించుట

20 ఇశ్రాయేలీయులు బెన్యామీనీయులను జయించుట

21 బెన్యామీనీయుల భార్యలు."నన్ను బలపరచువానియందే నేను సమస్తమును చేయగలను. ఫిలిప్పీయులకు 4:13"

*చాలామంది ఇశ్రాయేలీయులు తిరిగి విగ్రహాలను ఆరాధించడం మొదలుపెట్టారు, అందుకే యెహోవా వాళ్ల దేశాన్ని ఫిలిష్తీయుల చేతికి అప్పగించాడు. కానీ యెహోవాను ప్రేమించే ఇశ్రాయేలీయులు కొంతమంది ఉన్నారు. అలాంటి వాళ్లలో ఒక అతను మానోహ.*

👉*న్యాయాధిపతులు 13-16 అధ్యాయాలు*

*అతనికి పిల్లలు లేరు. ఒకరోజు యెహోవా మానోహ భార్య దగ్గరికి ఒక దేవదూతను పంపించాడు. ఆ దూత ఆమెతో, 'మీకు ఒక కొడుకు పుడతాడు. అతను ఇశ్రాయేలీయుల్ని ఫిలిష్తీయుల నుండి కాపాడతాడు. అతను నాజీరుగా ఉంటాడు' అని చెప్పాడు. నాజీరులు అంటే ఎవరో మీకు తెలుసా? వాళ్లు యెహోవాకు ప్రత్యేకమైన సేవకులు. నాజీరులు జుట్టు కత్తిరించుకోకూడదు.*

*కొంతకాలానికి మానోహకు కొడుకు పుట్టాడు. అతనికి సమ్సోను అని పేరు పెట్టారు. సమ్సోను పెద్దవాడు అయ్యాక, యెహోవా అతనికి చాలా బలం ఇచ్చాడు. అతను వట్టి చేతులతో సింహాన్ని చంపగలిగాడు. ఒకసారి సమ్సోను ఒక్కడే 30 మంది ఫిలిష్తీయుల్ని చంపాడు. ఫిలిష్తీయులకు అతను అంటే అస్సలు ఇష్టం లేదు. అతన్ని ఎలాగైనా చంపాలని చూశారు. ఒకరోజు రాత్రి సమ్సోను గాజాలో నిద్రపోతున్నప్పుడు వాళ్లు అక్కడకు వెళ్లి తెల్లవారిన తర్వాత అతన్ని చంపాలని ఆ పట్టణం గేట్ దగ్గర ఎదురుచూస్తూ ఉన్నారు.*

*సమ్సోను మధ్యరాత్రివరకు పండు కొని మధ్యరాత్రి లేచి పట్టణపు తలుపులను వాటి రెండు ద్వారబంధములను పట్టుకొని వాటి అడ్డకఱ్ఱతోటి వాటిని ఊడబెరికి తన భుజములమీద పెట్టుకొని హెబ్రోనుకు ఎదురుగానున్న కొండకొనకు వాటిని తీసి కొనిపోయెను. న్యాయాధిపతులు 16:3*

*కానీ రాత్రి మధ్యలోనే సమ్సోను నిద్ర లేచి, పట్టణం గేట్ దగ్గరకు వెళ్లి దాన్ని ఊడబీకాడు. అతను ఆ పట్టణం గేట్‌ని అతని భుజాల మీద పెట్టుకుని హెబ్రోను కొండపైవరకు తీసుకెళ్లాడు.*

*యెహోవా ఆత్మ అతనిని ప్రేరేపింపగా అతనిచేతిలో ఏమియు లేకపోయినను, ఒకడు మేకపిల్లను చీల్చునట్లు అతడు దానిని చీల్చెను. అతడు తాను చేసినది తన తండ్రితోనైనను తల్లితో నైనను చెప్పలేదు. న్యాయాధిపతులు 14:6 తర్వాత ఫిలిష్తీయులు సమ్సోను ప్రేమిస్తున్న దెలీలా దగ్గరకు వెళ్లి ఆమెతో ఇలా అన్నారు: 'సమ్సోను ఎందుకు అంత బలంగా ఉంటాడో నువ్వు కనుక్కుంటే మేము నీకు వెయ్యి వెండి నాణాలు ఇస్తాము.*

*ఫిలిష్తీయుల సర్దారులు ఆమె యొద్దకు వచ్చి ఆమెతోనీవు అతని లాలనచేసి అతని గొప్ప బలము దేనిలోనున్నదో, మేమేలాగు అతని గెలువ వచ్చునో తెలిసికొనుము; మేము అతని బంధించి అతని  గర్వము అణుపుదుము, అప్పుడు మాలో ప్రతివాడును వెయ్యిన్నినూరు వెండి నాణములను నీకిచ్చెదమని చెప్పిరి. న్యాయాధిపతులు 16:5*

నా జుట్టుని కత్తిరిస్తే నా బలం పోతుంది,' అని అతను ఆమెకు చెప్పాడు. సమ్సోను అలా చెప్పి చాలా పెద్ద తప్పు చేశాడు కదా? దెలీలా వెంటనే ఫిలిష్తీయులకు, 'నాకు అతని రహస్యం తెలిసిపోయింది' అని చెప్పింది. సమ్సోనును ఆమె ఒళ్లో నిద్రపోయేలా చేసి వేరే అతనితో సమ్సోను జుట్టును కత్తిరించి తర్వాత ఇలా అరిచింది: 'సమ్సోను ఫిలిష్తీయులు వచ్చేశారు.' సమ్సోను లేచాడు కానీ అతని బలమంతా పోయింది. అప్పుడు ఫిలిష్తీయులు అతన్ని పట్టుకుని, గుడ్డివాడిని చేసి, జైల్లో పడేశారు. ఒకరోజు వేలమంది ఫిలిష్తీయులు వాళ్ల దేవుడు దాగోను గుడిలో కలుసుకుని ఇలా అరుస్తున్నారు: 'మన దేవుడు సమ్సోనుని మన చేతికి అప్పగించాడు! సమ్సోనుని ఇక్కడికి తీసుకురండి. మనం అతన్ని ఏడిపించి నవ్వుకుందాం.' వాళ్లు అతన్ని తీసుకొచ్చి రెండు స్తంభాల మధ్య నిలబెట్టారు, అతన్ని బాగా వెక్కిరించారు. అప్పుడు సమ్సోను యెహోవా ప్రభువా, దయచేసి నన్ను జ్ఞాపకము చేసి కొనుము, దేవా దయచేసి యీసారి మాత్రమే నన్ను బల పరచుము, నా రెండు కన్నుల నిమిత్తము ఫిలిష్తీయులను ఒక్కమారే దండించి పగతీర్చుకొననిమ్మని యెహోవాకు మొఱ్ఱపెట్టి. న్యాయాధిపతులు 16:28 అప్పుడు సమ్సోను 'యెహోవా, ప్లీజ్ నాకు ఒక్కసారి బలాన్ని ఇవ్వు' అని అడిగాడు. అప్పటికి సమ్సోను జుట్టు కూడా పొడవుగా పెరిగింది. అతను బలమంతా ఉపయోగించి ఆ గుడి స్తంభాల్ని నెట్టాడు. ఆ గుడి అంతా కిందికి కూలిపోయింది. అందులో ఉన్న వాళ్లందరూ చనిపోయారు, సమ్సోను కూడా చనిపోయాడు.

అప్పుడు అతని స్వదేశజనులును అతని తండ్రి యింటివా రందరును కూడి అతనిని మోసికొనివచ్చి జొర్యాకును ఎష్తాయోలుకును మధ్యనున్న అతని తండ్రియైన మానోహ సమాధిలో అతని పాతిపెట్టిరి. అతడు ఇరువది సంవత్సర ములు ఇశ్రాయేలీయులకు అధిపతిగానుండెను.న్యాయాధిపతులు 16:31.

న్యాయాధిపతులు గ్రంథకర్త సమూయేలు ప్రవక్త. ఇది క్రీ.పూ. 1000 సం.ల కాలంలో రాయబడింది. దీనిలో ఇశ్రాయేలు గోత్రాలకు న్యాయం తీర్చిన నాయకులు, వారిచేత దేవుడు జరిపించిన అద్భుతాలు, దేవుని మీద తన ప్రజలు తరచుగా చేసిన తిరుగుబాట్లు, వాటి ఫలితంగా వచ్చిన బాధలు, వారి పశ్చాత్తాపం, దేవుని మహాకరుణ, మొదలగు విషయాలు రాయబడ్డాయి.

కృతికర్త:

ఖచ్చితముగా చెప్పలేము, యూదుల తాల్ముడ్ ప్రకారము సమూయేలు

దేశం: కనాను దేశము